చరిత్ర విభాగాధిపతికి డాక్టరేట్ ప్రధానం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాల చరిత్ర విభాగాధిపతి శ్రీపాద గంగాధర్ కు కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డాక్టర్ ఎం. విజయ్ కుమార్ తెలిపారు. శనివారం అతని సన్మానించారు. శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ తిరుపతి పీహెచ్డీ డాక్టరేట్ డిగ్రీ ప్రధానం చేయడం జరిగింది శ్రీపాద గంగాధర్ ఎస్వీ యూనివర్సిటీ ప్రొఫెసర్ రెడ్డి పర్యవేక్షణలో హిస్టారికల్ స్టడీ ఆఫ్ గద్వాల్ సంస్థానం అనే అంశంపై పరిశోధన పూర్తి చేశారని తెలిపారు. వారిని అభినందిస్తూ పాలమూరు చారిత్రక అంశాలను తన పరిశోధనల ద్వారా వెలుగులోకి తీసుకురావడం అభినందనీయమని వాఖ్యానించారు.



ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ,అకాడమిక్ కోఆర్డినేటర్సురయ్య జబిన్, అర్థశాస్త్ర విభాగాధిపతి పి సుధాకర్ రెడ్డి, ఎన్సిసి ఆఫీసర్ రాజేశ్వరి, వాసంతి, రవళి,చరిత్ర విభాగ అధ్యాప కులు కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
ఆదివారం మే 05, 2024 www.navatelangana.com

మండలానికి రాని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి

- అభ్యర్థి కోసం ఎదురుచూస్తున్న టీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ- బాలానగర్

పార్లమెంట్ ఎన్నికలు దగ్గర పడుతున్న దృష్ట్యా నేటి వరకు బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి ఇప్పటివరకు బాలానగర్ మండలానికి ఎన్నికల ప్రచారానికి రాకపోవటంతో బీఆర్ఎస్ కార్యకర్తలు ఎదురుచూస్తున్నారు.మా అభ్యర్థి ఎప్పుడు వస్తాడు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని ఆయా గ్రామాల ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఇప్పటివరకు బిజెపి. కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థులు సీనియర్ నాయకులు మండల కేంద్రానికి రెండు మూడుసార్లు వచ్చి రోడ్ షో తో ఎన్నికల ప్రచారం నిర్వహించుకుంటున్నారు. పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంటుంది అయితే ఇప్పటివరకు మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి శ్రీనివాస్ రెడ్డి మండల కేంద్రాన్ని గాని గ్రామాలకు గాని రాకపోవటంతో టీఆర్ఎస్ కార్యకర్తలు నిరుత్సాహ పడుతున్నారు. కేవలం పార్టీ కార్యకర్తలు ఆయా గ్రామాలల్లో తిరిగి ఎన్నికల ప్రచారం చేస్తున్నట్లు తెలిసింది.

మైనారిటీల సంక్షేమానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్ నగర్ : మైనారిటీల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మహబూ బ్ నగర్ మున్సిపల్ పరిధిలోని 32 వ వార్డు ఇంచార్జ్ ఫక్రూద్దీన్ ఖురేషీ ఆధ్వర్యంలో జనైటల్ ఖురేషీ కమిటీ మహబూబ్ నగర్ కమిటీ సభ్యులు 300 మంది మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీని వాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వారికి ఆయన పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమన్నారు. అందుకే ఆరు గ్యారెంటీ పథకాలు తెచ్చి పేదరికాన్ని పారద్రోలుతుంది అని ఇప్పటికే ఐదు గ్యారెంటీ పథకాలు అమలు అవుతున్నాయని తెలిపారు. ఎన్నికల కోడ్ వల్లనే కొన్ని సంక్షేమ పథకాలు ఆగిపోయాయని ఆయన చెప్పారు. ఖురేషీ కమ్యూనిటికి మౌలాలి గుట్ట దగ్గర కమిటీ హాల్ నిర్మాణానికి అవసరమైన సహాయం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, 32వ వార్డు ఇంచార్జ్ ఫక్రూద్దీన్ ఖురేషీ, అబ్దుల్ రెహమాన్ ఖురేషీ, ఖాజా పాషా ఖురేషీ, ఉస్మాన్ ఖురేషీ, గౌస్ ఖురేషీ తదితరులు పాల్గొన్నారు.

అత్యవసరం ఉంటేనే బయటికి వెళ్ళండి : జెడ్పీటీసీ



బాలానగర్ : గత పది సంవత్సరాల నుండి అతి తక్కువగా ఉన్న ఎండలు ఈ సంవత్సరం ఏప్రిల్ నుండి సూర్యకిరణాలు నేరుగా భూమి మీద పడటంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని బాలానగర్ జెడ్పీటీసీ జరుపుల కళ్యాణి అన్నారు. శనివారం ఆమె నవ తెలంగాణతో మాట్లాడుతూ గత ంలో కంటే ఈ సంవత్సరం ఎండలు మండుతున్నాయని అత్యవసరం ఉంటేనే బయటికి రావాలని ఆమె ప్రజలను కోరారు. రోడ్డుపైన అమ్ముతున్న శీతలపానీయాలు కూడా కల్తీ ఉన్నాయని వాటిని సేవించకుండా తాము తయారు చేసుకున్న మజ్జిగ .అంబలి తాగాలని ఆమె ప్రజలను కోరారు .ఇదే సమయంలో ఎన్నికలు రావడంతో ప్రజలు ఉదయం సాయంత్రం ప్రచారం చేసుకోవాలని ఆమె కార్యకర్తలను కోరారు. ఎండలో తిరగకండి కోరి రోగాలను తెచ్చుకోకండి పసి పిల్లలను జాగ్రత్తగా చూసుకోండి.

'ఆత్మ రక్షణ కోసం కరాటే నేర్చుకోవాలి '

నవతెలంగాణ -మిడ్జిల్



ప్రతి విద్యార్థి ఆత్మ రక్షణ కోసం కరాటే తప్పనిసరిగా నేర్చుకోవాలని సినీ హీరో సుమన్ అన్నారు. శనివారం హైదరాబాదులో మిడ్జిల్ సెంటిమెంట్ హైస్కూల్లో చదువు కుంటున్న విద్యార్థులకు బ్లాక్ బెల్ట్ విద్యార్థులకు బ్లాక్ బెల్ట్ సర్టిఫికెట్ అందజేశారు. గ్రామీణ ప్రాంతాలలో చదువుకుంటున్న విద్యార్థులు బ్లాక్ బెల్ట్ సాధించడం ఎంతో సంతోషంగా ఉందని ప్రత్యేకంగా అభినం దించారు. ఆలిండియా సీనియర్ కరాటే మాస్టర్ ఎండి గౌస్ తెలిపారు .ఈ విద్యార్థులు జీకే మాస్టర్ షోతో ఖాన్ కరాటే డు ఇండియా ఆధ్వర్యంలో శిక్షణ తీసుకుంటున్నారని తెలియజేశారు ఈ సందర్భంగా సినీ హీరో సుమన్ చేతుల మీదుగా బ్లాక్ బెల్ట్ అందుకున్న నిల్వ నాయక్ అలీషా తపస్సు అంజి అభిషేక్ లను అందించడం జరిగింది అని సీనియర్ కరాటే మాస్టర్ ఎండి గౌస్ తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర స్టైల్ చీఫ్ ఇలియాస్ విద్యార్థిని మాస్టర్లను ప్రత్యేకంగా అభినందించారు.

పాలమూరులో బీఆర్ఎస్‌దే విజయం :ఎంపీపీ



మిడ్జిల్ :పాలమూ రులో బిఆర్ ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మన్యం శ్రీనివాస్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలందరూ కూడా కేసీఆర్ వెంబడే ఉన్నా రని ముఖ్య మంత్రి కేసీఆర్ బలపరిచిన మన్యం శ్రీనివాస్ రెడ్డిని గెలుపు ఖాయం అయిందని ఎంపీపీ సుదర్శన్ జెడ్పిటిసి శశిరేఖ బాలు మండల అధ్యక్షులు పాండు జిల్లా నాయకులు బాల్ రెడ్డి అన్నారు. జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పిలుపుమేరకు మేరకు మహబూబ్ నగర్ బి ఆర్ ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డికి మద్దతుగా మిడ్జిల్ స్థానిక ప్రజాప్రతి నిధులు కలిసి శనివారం .మండలంలోని మున్ననూర్, అయ్యావారిపల్లి, దోనూర్,కొత్తపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమాల్లో వారు పాల్గొని మాట్లాడారు ఈ నెల 13 న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పాలమూరు ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఉపాధి హామీ కూలీలకు కోరారు. ఎంపి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని ఒడిస్తే నె ఇచ్చిన హామీలు అమలు అయితవి అని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు బంగారు, సోషల్ మీడియా అధ్యక్షులు భీమ్ రాజ్,సీనియర్ నాయకులు శ్రీనివాస్ గుప్తా, శ్రీనివాస్ గౌడ్ నర్సింహా రెడ్డి,జగన్ గౌడ్ వెంకటయ్య,రాములు, మల్లేష్, నవీన్చారి, వెంకటయ్య, సుకుమార్,శ్రీనివాసులు,యాదయ్య,సత్యం, కుమార్, శివకుమార్, హన్మంత్ రాజు,అంజనేయులు,గోపాల్ సురేష్, సత్యం,తిరుపతి రెడ్డి,భాస్కర్‌చారి సురేష్,నరేష్ గౌడ్, రవి జంగయ్య, పాండు,శ్రీనివాస్ ఆంజనేయులు,శేఖర్ రెడ్డి జైపాల్ రెడ్డి, మధు,శ్రీశైలం బాల్ రాజు,ఆంజనేయులు సురేష్,మహేష్, చెన్నయ్యజానకిరాములు, నర్సింహా శ్రీశైలం,యాదయ్య, నాగరాజు, అమృతయ్య రాఘవేందర్,,కార్యకర్తలు పాల్గొన్నారు.

మొక్కుబడిగా సాగిన సర్వసభ్య సమావేశం



బాలానగర్:గ్రామాలల్లో సమస్యలను అధికారుల దృష్టికి తెస్తే సమస్యలు పరిష్కారం అయ్యేందుకు మండల సర్వసభ్య సమావేశం ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహిస్తుంటారు. అధికారులు ప్రజాప్రతినిధులు కార్యదర్శులు సమావేశానికి హాజరయ్యారు. బాలానగర్ మండల కేంద్రంలో సమావేశ మందిరంలో శనివారం 11 గంటలకుమండల పరిషత్ అధ్యక్షు రాలు కమల అధ్యక్షతన సమావేశం జరిగింది. వివిధ శాఖలకు చెందిన అధికారులు ఎంపీటీసీలు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. అనం తరం మండల ప్రత్యేక అధికారి బాబురావు మాట్లాడుతూ వేసవిలో తాగు నీటి కొరత లేకుండా చూసేందుకు తగు చర్యలు తీసుకోవాలని అనే ఎంపీ టీసీలకు. కార్యదర్శులకు ప్రత్యేక అధికారులకు సూచించారు. రోడ్డు ఇరు పక్కల బంజరు భూములలో నాటిన మొక్కలకు కూడా నీటిని సరఫరా చేయాలని ఆయన అన్నారు. నీరు అందని గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని ప్రజలకు అందించాలని ఆయన సూచించారు .ఎక్కడ ఏ సమస్య ఉన్న ఎంపీడీవోకు సమాచారం ఇవ్వాల్సిందిగా సూచించారు. తక్షణమే అక్క డున్న సమస్య తీర్చేందుకు గ్రామ కార్యదర్శి బాధ్యత వహించాలని ఆయన అన్నారు.సమావేశంలో జెడ్పీటీసీ జరుపుల కళ్యాణి. మండల ఉపాధ్యక్షుడు వెంకట చారి. మండల అభివృద్ధి అధికారి శరత్ చంద్రబాబు పాల్గొన్నారు.

ఆగస్టులోగా రూ. 2లక్షల రుణమాఫీ చేస్తా

- తెలంగాణను అభివృద్ధి చేయని బీజేపీకి ఓటు ఎందుకు వేయాలి.
- హరీష్‌రావు రాజీనామా పత్రం జేబులో పెట్టుకో
- అక్రమ వ్యాపారాలు చేసే అరుణ..
- నన్ను అరెస్టు చేయడం ద్వారా రిజర్వేషన్లను రద్దు చేయాలని చూస్తున్న మోడీ
- వనపర్తి జిల్లా కొత్తకోట కార్నర్ మీటింగ్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి





నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

బయ్యారం ఉక్కు కర్మాగారం ఇవ్వలేదు...వరంగల్ రైల్వేకోచ్, ఐటీఆర్ కారిడార్, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా గిరిజన యూనివర్సిటీ వంటి వాటికి అనుమతులు ఇవ్వని కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీకి ఎందుకు ఓటేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. శనివారం వనపర్తి జిల్లా కోత్తకోట మండల కేంద్రంలో పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఆయన కార్నర్ మీటింగ్‌లో హజరై మాట్లాడుతూ... కురుమూర్తి రాయుని సాక్షిగా చెబుతున్నా... ఆగస్టు 15లోగా రెండు లక్షల రుణమాఫీ చేసి తీరుతానని తెలిపారు. రుణమాఫీ చేయలేనని చెప్పిన మాజీ మంత్రి హరీష్‌రావు రాజీనామా పత్రం జేబులో పెట్టుకొని రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలుగా ఉన్న డీకే అరుణ ఆమే అక్రమ సాంపాదన ఈ జిల్లా ప్రజలకు అంతా తెలుసన్నారు. రేవంత్‌రెడ్డి నామీద పగ పట్టారని చెబుతున్న అరుణ ఆమే దగ్గర ఏముందని నేను ఆమెను పగ పడతాను అని అన్నారు. దొంగలకు సద్ది మోసే నీవు నున్ను విమర్శించే నైతికత లేదన్నారు. త్వరలోనే రైతుబరోసా కింద 69 లక్షల మందికి 7500 కోట్లు రైతుల ఖాతాలో వేస్తామని హామీ ఇచ్చారు. పాన్‌గల్ జడ్పీటీసీగా స్వతంత్ర్య అభ్యర్థిగా గెలిచి నేడు సీఎం హెూదాలో ఉండటం పాలమూరు ప్రజలు పెట్టిన బిక్ష అన్నారు. అధికారంలో వచ్చి 152 అయ్యింది అప్పడే సీఎం పదవి నుంచి దిగిపోమ్మని శాపనార్థాలు పెట్టడం చూస్తుంటే బీఆర్ఎస్, బీజేపీలకు రేవంత్‌రెడ్డి అంటే మింగుడు పడటం లేదని మనకు తెలుస్తోందన్నారు. బూర్గుల రామకృష్ణారావు తర్వాత మళ్లీ పాలమూరు బిడ్డకు సిఎంగా అవకాశం వచ్చింది. వీరు పార్లమెంటు ఎన్నికల్లో గెలిపిస్తే ఈ జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామన్నారు.ఉత్తమ పార్లమెంటేరియన్‌గా జైపాల్‌రెడ్డి, మంత్రులుగా మహేందర్‌నాథ్ వంటి వారు ఉన్నా... ఈ అవకాశం రాలేదన్నారు. అవకాశం వచ్చినప్పుడే ఉపయోగించుకొని అభివృద్ధి చేసుకుందామని ఆయన పిలుపు ఇచ్చారు. మహబూబ్‌నగర్ పార్లమెంటు నియోజకవర్గం నుంచి చల్లా వంశీచంద్‌రెడ్డిని నాగర్‌కర్నూల్ అభ్యర్థిగా మల్లు రవిని అత్యధిక మేజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపు ఇచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మేఘారెడ్డి, చిన్నారెడ్డి, జితెందర్‌రెడ్డి, జీ.మధుసుదన్‌రెడ్డి, జీవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డీకే అరుణది ప్యూడల్ భూస్వామ్య కుటుంబం

- డీకే అరుణది ప్యూడల్ భూస్వామ్య కుటుంబం సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకట్‌రాములు
- పాలమూరులో కాంగ్రెస్ గెలిస్తే... కమ్యూనిస్టులు గెలిచినట్లే
- గెలిచిన తర్వాత కమ్యూనిస్టుల అనుభవాలు తీసుకుంటాను
- చల్లా వంశీచంద్‌రెడ్డి సీడబ్ల్యూసీ మెంబరు, మహబూబ్‌నగర్ పార్లమెంటు అభ్యర్థి





నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

రాజ్యాంగ పరిరక్షణలో కమ్యూనిస్టుల పాత్ర మరువలేనిది. నేను విద్యార్థి దశనుంచి వామపక్ష సంఘాలతో కలిసి పనిచేశానని, మా నాయకులు



రాహుల్‌గాంధి సైతం సీపీఐ(ఎం) కేంద్ర నాయకులు సీతారాం ఏచూరితో అనుభవాలను తీసుకొని పంచుకొని ముందుకు నడుస్తారు. దేశంలో ఇండియా కుటమి అధికారంలోకి రావడం ఖాయం. పాలమూరులో కాంగ్రెస్ గెలిస్తే... కమ్యూనిస్టులు గెలిచినట్లేనని సీబ్యూసీ మెంబరు మహబూబ్‌నగర్ పార్లమెంటు అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ సీపీఐ(ఎం) ఏర్పాటు చేసిన పార్లమెంటరీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకట్‌రాములు మాట్లాడుతూ డీకే అరుణది ప్యూడల్ భూస్వామ్య కుటుంబం. ఆమే ఉంటున్న పార్టీ మనుధర్మశాస్త్రాన్ని రాజ్యాంగంగా మార్చాలనుకుంటున్న పార్టీ కేంద్ర ప్రభుత్వం అనేక అక్రమాలు చేసిందన్నారు. .అటు వంటి అభ్యర్థికి మనలను ఓటడిగే నైతికత ఆమే కోల్పో యారు.గత పదేళ్ల కాలంలో బీజేపీ ఈ దేశానికి ఒరగ బెట్టిందేమిటో చెప్పాలన్నారు.. ముఖ్యంగా అప్రజాస్వామ్య పద్దతితో పాలన కొనసాగిస్తున్న వారిని ఈ దేశం నుంచి బీజేపీని వెలి వేయాలి. ముఖ్యంగా పెద్దనోట్ల రద్దు ద్వారా లక్షలాది మంది ఉద్యోగస్తులను రోడ్డున పడేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలోక్టోరల్ బాండ్ల ద్వారా జరిగిన అవినీతి ఈ దేశ ప్రజలు మరిచిపోలేరన్నారు. ప్రజాస్వామ్య వాదులు, మతతత్వవాదుల మధ్య జరిగే బ్యాలట్ యుద్ధంలో ప్రజలే విజయం సాధిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టీ.సాగర్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎ, రాములు ,రాష్ట్ర కమిట సభ్యులు ఎండి జబ్బార్, జిల్లా కార్యదర్శులు వెంకట్‌రామ్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లె గోపాల్, జీఎస్ గోపీ, కురుమూర్తి, పద్మ, చంద్రకాంత్, గోపాల్, బల్‌రాం, రాజు, ప్రశాంత్ చంద్రయ్య పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికలు శాంతియుత వాతావరణం నిర్వహణ

- జిల్లా కలెక్టర్ గూగులోతు రవి, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్



నవ తెలంగాణ మహబూబ్ నగర్

పార్లమెంట్ ఎన్నికలను స్వేచ్ఛగా శాంతియుత వాతావరణంలో నిర్వహించేలా పోలీస్ అధికారులు,, ఇతర సిబ్బంది కృషి చేయాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు టీషేవాంగ్ గ్యచ్చో భూటియా,, జిల్లా కలెక్టర్ గూగులోతు రవి, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్, అన్నారు. శనివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో పోలీసు సిబ్బందికి ఎస్పై, పై స్థాయి అధికారులకు ఎలక్షన్ సందర్భంగా నిర్వహించవలసిన విధులను గురించి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనరల్ అబ్జర్వర్ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది ఎన్నికల రోజు చేయవలసిన విధులు, డ్యూటీకి సక్రమమైన యూనిఫాంలో సరైన సమయంలో రావడం, ఓటర్లు అందరితో మర్యాదగా ప్రవర్తించడం పోలింగ్ బూత్ లోని ప్రసిడింగ్ ఆఫీసర్ అన్ని విషయాలు నిర్ణయించే వ్యక్తి అతని సలహా మేరకు నడుచుకోవడం చెయ్యాలని తెలిపారు. క్యూ ఏర్పాట్లు సరిగ్గా నిర్వహణ, మీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్, ఫైర్ స్టేషన్ లోని సీనియర్ ఆఫీసర్ల ఫోన్ నెంబర్లు తీసుకొని పెట్టుకోవడం (స్ట్రైకింగ్ ఫోర్స్ స్పెషల్ ట్రైనింగ్ ఫోర్స్ ఎక్కడ ఉన్నది తెలుసుకోవాలి వారితో సమాచార సంబంధాలను కలిగి ఉండాలని తెలిపారు. ఓటర్లను గుంపులు గుంపులుగా రావడానికి అనుమతి ఇవ్వకూడదని, పోలింగ్ స్టేషన్ల వద్ద ఎన్నికల ప్రచారం నిర్వహించకూడదని, పోలింగ్ సిబ్బంది ఓటర్లు పోలింగ్ ఏజెంట్లకు మర్యాదపూర్వకంగా ఉండాలని తెలిపారు. ప్రిసైడింగ్ అధికారి యొక్క అధికారాన్ని సమర్థించడం, అతని ఆదేశాలను పాటించడం చెయ్యాలని తెలిపారు. ఓటింగ్ కోసం గుంపులో అనుమానాస్పద వ్యక్తులను గుర్తించి సంబంధిత అధికారులకు తక్షణమే సమాచారం మంచిదన్నారు. ఏదైనా హింస లేదా తీవ్రవాద కార్యకర్తలకు వెంటనే అడ్డుకట్ట వేయడానికి తక్షణమే చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉండాలని తెలిపారు. పోలింగ్ బూత్ యొక్క సరైన రక్షణ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు., ఓటింగ్ కోసం క్యూను కచ్చితంగా నియంత్రించాలి, పోలింగ్ బూత్ నుండి దూరంగా ఉండాలి విధుల్లో ఉన్న సిబ్బంది పూర్తి మానసిక మరియు శారీరక ప్రమాదంతో విధులు నిర్వర్తించడానికి సిద్ధంగా ఉండాలన్నారు., అవినీతి పద్ధతులను గుర్తించడానికి పోలీస్ స్టేషన్ వద్ద జాగ్రత్తగా ఉండాలన్నారు. గమనించినట్లయితే మీ సీనియర్ అధికారి ద్వారా డి ఈ ఓ లేక ఆర్వో సెక్టార్ ఆఫీసర్ మరియు పరిశీలకులకు తెలియజేయాలని సూచించారు.ఏ వర్గం వారికి ఆతిథ్యం తీసుకొనరాదు భోజనం ఏర్పాట్లు డిపార్ట్మెంట్ ద్వారానే చూసుకోవాలి, మీకు నిర్ణయింపబడిన డ్యూటీ పాయింట్ పోలింగ్ స్టేషన్ ఆవరణ వదిలి వెళ్ళరాదు, ఓటర్ల వద్ద నుండి ఎటువంటి వస్తువులు అనగా ఫోన్లు పార్శు తీసుకొని రాదు అదేవిధంగా పోలింగ్ బూత్ లోకి ఎలాంటి వస్తువులను అనుమతించరాదు, ఎవరితోనో అతిగా సిద్ధంగా ఉండకండి, ఎన్నికలకు సంబంధించిన ఏవైనా సంఘటనలను దాచవద్దు. వీలైనంత త్వరగా సంబంధిత అధికారులకు వెంటనే తెలియజేయాలి, ఏ పక్షం నుండి ఎటువంటి సహాయాన్ని అంగీకరించవద్దు లేదా ఏ పార్టీ లేదా అభ్యర్థి అవకాశాలను మెరుగుపరచడంలో సహాయపడే పద్ధతిలో ప్రవర్తించవద్దు, భద్రత కల్పించడం మరియు శాంతిభద్రతలను నిర్వహించడం మినహా పోలింగ్ బూత్ లో ఎన్నికల ప్రక్రియలో మిమ్మల్ని మీరు ప్రమేయం చూసుకోవాలని తెలిపారు.ఈ సమావేశ మునందు పోలీస్ అబ్జర్వర్ కలురామ్ రావత్, ఎక్సపెండిచర్ అబ్జర్వర్, వరుణ్ స్వామి , జిల్లా కలెక్టర్ గుగులోతు రవి, జిల్లా ఎస్పీ శ్రీ హర్షవర్ధన్, ట్రైనీ ఐపీఎస్ చిత్తరంజన్, కమాండంట్ అడోలీ చాసీ ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అనాథలకు అన్ని విధాల చేయూత నిస్తా

- రెడ్ క్రాస్ అభినందన సభలో అనన్య రెడ్డి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

భవిష్యత్తు లో అనాథలకు, నిరాశ్రయులకు అన్ని విధాల చేయూత నిస్తానని సివిల్ సర్వీసెస్ ఆల్ ఇండియా 3వ ర్యాంకర్ డోనూరు అనన్య రెడ్డి అన్నారు.సివిల్ సర్వీసెస్ లో ఆల్ ఇండియా 3వ ర్యాంక్ సాధించిన పాలమూరు ముద్దు బిడ్డ అనన్య రెడ్డి అభినందన సభ శనివారం ఎనుగొండ లోని రెడ్ క్రాస్ సన్నిధి ఆశ్రమంలో నిర్వహించారు. రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్ అధ్యక్షత ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ డాక్టర్ శామ్యూల్, కోశాధికారి జగపతి రావు, రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యులు లయన్ రమణయ్య, జిల్లా సభ్యులు శ్రీహరి, జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త లు అశ్విని చంద్రశేఖర్, అశోక్ కుమార్ లు పాల్గొని అనన్య రెడ్డిని ఘనంగా సన్మానించి జ్ఞాపికను బహు కరించారు. అదే విధంగా అనన్య తండ్రి సురేందర్ రెడ్డిని సన్మానించారు.ఈ సందర్భంగా అనన్య రెడ్డి మాట్లాడుతూజాతీయ స్థాయిలో 3వ ర్యాంక్ సాధించిన తదుపరి తొలి సారిగా రెడ్ సన్నిధి ఆశ్రమాన్ని సందర్శించడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తు లో ఎక్కడ విధులు నిర్వహించిన పేదల అభ్యున్నతికి ముఖ్యంగా అనాథ ఆశ్రమాలకు, నిరాశ్రయులకు ఎల్లవేళలా అండగా నిలుస్తానని అన్నారు. ఈ ఆశ్రమం నుంచి ఒకరో ఇద్దరో ఉన్నత స్థాయికి ఎదగాలని అందుకు నా వంతు సహకారం ఉంటుందని అన్నారు. పాలమూరు జిల్లా వాసిగా నన్ను ఆదరించి అభినం దించిన వారందరికీ అనన్య రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణ వర్ధన్ రెడ్డి, రెడ్ క్రాస్ మేనేజర్ నరసింహ, జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త ల అశ్విని చంద్రశేఖర్, అశోక్ కుమార్, అనాథ ఆశ్రమ సూపరింటెండెంట్ వెంకటేశ్వర మ్మ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరు ఓటేసేలా ప్రచారం చేయాలి

- స్వీప్ నోడల్ అధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్

నవ తెలంగాణ మహబూబ్ నగర్

ప్రతి ఒక్కరు ఓటేశాల ప్రచారం నిర్వహించాలని స్విప్ట్ మోడల్ అధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ అన్నారు. శనివారం మహబూబ్ నగర్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో "ట్రాన్స్ జెండర్లకు" ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు ట్రాన్స్ జెండర్లకు ఓటింగ్ పై అవగాహనా కార్యక్రమం కల్పించారు. జిల్లా సంక్షేమ అధికారిణి శ్రీమతి జరీనా గారి అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించబడింది ఈ సందర్భంగా స్వీప్ నోడల్ అధికారి డా.శ్రీధర్ సుమన్ ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. స్వీప్ నోడల్ అధికారి మాట్లాడుతూ ఓటరు చైతన్యం కొరకు రాష్ట్ర ఎన్నికల సంఘం పలు కార్యక్రమాలు చేపడుతోందని, అందులో భాగంగా ట్రాన్స్ జెండర్లకు ప్రత్యేక గుర్తింపుతో, ఎటువంటి బేధభావం లేకుండా, ఆత్మన్యూనతకు లోను కాకుండా ధైర్యంగా ఓటు వేస్తూ, ఇతరుల్లో అవగాహన పెంచాలని అన్నారు జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడుతూ ఒక్క ఓటు కూడా వ్యర్థం కాకుండా అందరూ ఓటింగ్ లో పాల్గొనేలా ట్రాన్స్ జెండర్లు ప్రత్యేక సమాచార దూతలుగా పని చేయాలని అన్నారు. 18 సం. దాటిన ప్రతీ ఓటరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడానికి కృషి చేయాలని అన్నారు. పలువురు ట్రాన్స్ జెండర్లు మాట్లాడుతూ వారికి పోలింగ్ స్టేషన్లలో ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఆదివారం ఉదయం 7 గంటలకు స్వీప్ 5కె ర్యాలీ ఉందని అందులో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ అధికారి సిబ్బంది నాగరాజు, మాసూం బాబా, సాధిక్ మరియు 40 మందికి పైగా ట్రాన్స్ జెండర్లు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

అభివృద్ధి కోసం ఆశీర్వదించండి : చల్లా



మహబూబ్ నగర్ : అభివృద్ధి కోసం నన్ను ఆశీర్వదించండి అని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా స్టేడియం మైదా నంలోఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి,ప్రభుత్వ అధి కార ప్రతినిధి ఎపి జితేందర్ రెడ్డి, శాప్ చైర్మన్ శివసేనా రెడ్డి,ఎమ్మెల్సీ అభ్యర్థి మన్నె జీవన్ రెడ్డి,రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబెదుల్లా కొత్వాల్ లతో కలిసి ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి మార్నింగ్ వాకర్స్ తో సమావేశమై ప్రచారాన్ని నిర్వహించారు .అభివృద్ధిలో పాలమూరు ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేసి సాగునీరు త్రాగునీరుకు కష్టాలు తెచ్చిన పాలకులు గతం వారిని గుర్తు చేశారు.అందించకుండా,ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకుండా ప్రజలను మోసం చేసిన బీజేపీపార్టీని ఓడించాలని అయన పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పీసీసీ నాయకులు వినోద్ కుమార్, ఎన్‌పి వెంకటేష్,మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ రెడ్డి గౌడ్,నాయకులు సిరాజ్ ఖాద్రి తదితరులు పాల్గొన్నారు

బీఆర్ఎస్ భూ కబ్జాదారులను వదిలిపెట్టం

- జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

నవ తెలంగాణ మిడ్జిల్



గతంలో ఉన్న ప్రభుత్వంలో ఉన్న నాయకులు ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకొని జడ్చర్ల నియోజకవర్గంలో పేద ప్రజల భూములను ఆక్రమించుకొని, అవనీతికి పాల్పడిన బి ఆర్ ఎస్ నాయకుల భూ కబ్జాదారులను వదిలిపెట్టమని చట్టపరంగా చర్యలు తీసుకుంటా మని ఎన్నికల కోడ్ అయిపోయిన వెంటనే అన్ని గ్రామాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే బాధ్యత నాదేనని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. పాలమూరు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వంశి చందర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండలంలోని చిల్వేర్, అయ్యవారిపల్లి, వేల్గొమ్ముల, కొత్తూరు ,మల్లాపూర్ గ్రామాలలో పాలమూరు ఎంపీ ఎన్నికల ప్రచారాన్ని స్థానికల నాయకులతో కలిసి నిర్వహించారు. ఆయా గ్రామాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడం లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. మిడ్జిల్ మండలంలోని అన్ని గ్రామాలలో ఎంపీ అభ్యర్థికి భారీ మెజార్టీతో గెలిపిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండలంలోని అన్ని గ్రామాలకు రాజకీయాలకతీతంగా అన్ని గ్రామాలకు సంక్షేమ పథకాలు అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారని ప్రజలకు తెలిపారు. అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని ఎస్సీ ఎస్టీలకు ఆరు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ ప్రభుత్వమే అందిస్తుందని ప్రజలు ఎవ్వరు కూడా విద్యుత్ బిల్లులు చెల్లించవద్దని తెలిపారు. ఎన్నికలు అయిపోయిన వెంబడే 500 రూపాయలకే గ్యాస్, పంద్రాగస్టు 15వ తేదీ లోపు రెండు లక్షల రైతు రుణమాఫీ చేస్తామని ప్రజల హామీ ఇచ్చారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గౌస్ రబ్బాని, మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, సాయిలు, ఎంపీటీసీ సభ్యులు మహమ్మద్ గౌస్, రాజారెడ్డి, నరసింహ, కొత్తపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యులు వెంకట శివప్రసాద్, మాజీ సర్పంచులు వెంకటేష్ గౌడ్, జంగయ్య క%శీ%చనపల్లి నరసింహ, మండల నాయకులు సత్యం గుప్తా, అశోక్ కుమార్, జాంగిర్ ,శ్రీధర్ ,బాబా, రవీందర్ రెడ్డి, శ్రీధర్ రావు, బంగారు, కృష్ణ యాదవ్, సత్యం గౌడ్, పర్వతాలు, వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బోరు మోటర్లు ప్రారంభం



నవతెలంగాణ వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని 15 అవార్డు లో అవార్డు కౌన్సిలర్ బండారి కృష్ణ కొత్తగా వేచినటువంటి బోరుకు బోరు మోటర్ వేసి స్విచ్ ఆన్‌చేసి ప్రారంభించారు. వేసవికాలంలో నీటి సమస్య ఎక్కువగా ఉన్నందున వార్డు ప్రజల సమస్యలను తెలుసుకొని బోరు మోటర్ ను వేయించినందుకు గాని వార్డు ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట న్యాయవాది కృష్ణమోహన్ పాపిశెట్టి శ్రీనివాసులు, కొండా రాము, ఆవుల భరత్ ,ముంతామణియం మున్నూరు సురేందర్ ,బండారు రాజు, మోహనా చారి, సయ్యద్ ,ఇతిహాస్ కృతజ్ఞతలు తెలిపారు

కొనసాగుతున్న బీఆర్ఎస్ ప్రచారం



నవతెలంగాణ ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలు, నియోజకవర్గంలోని కరివేన, బొసింగ్ తండాలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యం లో పార్టీ బలపరిచిన పార్లమెంట్ అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డికి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు . కార్యక్రమంలో టిఆర్ఎస్ ఆత్మకూరు మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్, ఆత్మకూరు మండల పరిషత్ అధ్యక్షులు బంగారు శ్రీనివాసులు ,ఉపాధ్యక్షులు కోటేష్ ,ఆత్మకూరు మున్సిపల్ కౌన్సిలర్ రామకృష్ణ, వీరేశలింగం, మాసన్న , టాకి ఆంజనేయులు, కిషోర్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మన్నె శ్రీనివాస్ రెడ్డి తోనే అభివృద్ధి సాధ్యం



నవతెలంగాణ- మదనాపురం

బీఆర్ఎస్ ప్రభుత్వం నుంచి ఎంపీగా కొనసాగుతున్న మహబూబ్ నగర్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి గెలిస్తెనే అభివృద్ధి సాధ్యం అవుతుందని సర్పంచ్ శివ శంకర్ అన్నారు. మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామంలో శనివారం మన్నె శ్రీనివాస్ రెడ్డి గెలుపు కోసం నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు.గత ఐదేండ్లుగా మన్నె శ్రీనివాస్ రెడ్డి పార్లమెంటులో తెలంగాణ తరపున గళమెత్తి మహబూబ్ నగర్ పార్లమెంటు పరిది అబివృద్ధికి ఎన్నో అభివృద్ధి పనులు చేసి శ్రీకారం చుట్టారన్నారు.బిజేపి నరేంద్ర మోడి ప్రజా పాలనను భ్రష్టు పట్టించిందన్నారు.అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను కూడా అమలు చేయలేక సతమతం అవుతుందన్నారు.ప్రజల అభివృద్ధి కోసం మన్నె శ్రీనివాస్ రెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలుపించాలని కోరారు.కార్యక్రమంలో డైరెక్టర్‌శ్రీనివాసులు,నాయకులుభరత్ రెడ్డి,రామచంద్రయ్య, మహేందర్, రాము,అశోక్,నవీన్,అంజి, యువకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి : కే ప్రశాంత్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ- ఆత్మకూర్

ఆత్మకూరు మున్సిపాలిటీలో శనివారం మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీధర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే ప్రశాంత్ కుమార్ రెడ్డి గడపగడపకు మూడో వార్డు, నాలుగో వార్డు తిరిగి ప్రచారం నిర్వహించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మొగిలి, గంగాధర్ గౌడ్, ఆత్మకూరు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మొబైల్ కాజా, సుదర్శన్ శెట్టి దామోదర్ ,బోరింగ్ శ్రీనివాసులు, కొండన్న మెకానిక్ షబ్బీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ మౌలిక హక్కులపై దాడి చేస్తున్న బీజేపీని ఓడించండి : సీపీఐ(ఎం)

అమరచింత: రాజ్యాంగం మౌలిక సూత్రాలైన ప్రజాస్వామ్యం లౌకిక విలువలపై దాడి చేస్తున్న పార్లమెంటు ఎన్నికలలో బిజెపి పార్టీని పార్లమెంటు ఎన్నికలలో ఓడించాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు మహమూద్, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జిఎస్ గోపి పిలుపునిచ్చారు. శనివారం మహబూబ్నగర్ పార్లమెంటు విస్తృతస్థాయి సమావేశానికి నాయకులు, కార్యకర్తలు తరలివెలుతూ ఈ సందర్భంగా మాట్లాడారు. మతం పేరుతో, రాముడి పేరుతో ప్రజల దృష్టిని మళ్లిస్తూ మత ప్రాతిక మీద ప్రజల మధ్య విభజన సృష్టిస్తున్న నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వాన్ని పడగొట్టాలని పిలుపునిచ్చారు. పార్లమెంటు ఎన్నికలలో ఓటుతో బిజెపి పార్టీ అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని పిలుపునిస్తూ మహబూబ్నగర్ కు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో అమరచింత మాజీ సర్పంచ్ టీ గోపాల్, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఆర్.ఎన్. రమేష్,, బి వెంకటేష్, ఎస్ రాజు, మండల నాయకులు అజయ్, బుచ్చన్న, రాఘవేందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కే రాఘవ, రవి నాయక్ చంటి, అరుణ్ కుమార్, తిరుమల శ్రీను, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ లో చేరిక

నవతెలంగాణ- ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణ టిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు జమాల్ శనివారం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా జమాల్ కు ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు.కార్యక్రమంలో ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు రహమతుల్లా, నాయకులు దామోదర్ ,మహేష్, పాల్గొన్నారు.

అంగన్వాడీకి కూలర్ల వితరణ



నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని పిన్నంచర్ల గ్రామంలో శనివారం హర్ష ఫౌండేషన్ వారి సహకారంతో గ్రామంలోని రెండు అంగన్వాడి కేంద్రాలకు రెండు కూలర్లను వితరణ చేశారు. హర్ష ఫౌండేషన్ అధినేత స్వప్న పవన్ కుమార్, వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని చిన్నారులకు ఇబ్బంది కలుగ కుండా ఈ కూలర్లను వితరణ చేయడం జరిగింది. కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ శ్రీలత ,అంగన్వాడీ టీచర్లు, నాగమ్మ ,కృష్ణవేణి ఆయాలు, గ్రామ పంచాయతీ కార్యదర్శి మురళీధర్, గ్రామ యువకులు మహేందర్ ,జగన్మోహన్, భరత సింహారెడ్డి ,గొల్ల వెంకటన్న, గట్టన్న పాల్గొన్నారు.

ఎంపీ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి కె. విజయ రాములు

అమరచింత: ఈనెల 13న జరిగే పార్లమెంటు ఎన్నికలలో బిజెపి పార్టీని ఓడించి రాజ్యాంగ రక్షణకు నిలబడాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కె. విజయ రాములు పిలుపునిచ్చారు. శనివారం అమరచింత మండల పరిధిలోని కొంకనివాని పల్లెలో కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి కి మద్దతు తెలుపుతూ ఎన్నికల ప్రచారాన్ని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ తో ప్రజాస్వామ్యానికి, లౌకిక వ్యవస్థకు ముప్పు పొంచి ఉందని ఆందోళన చెందారు. దేశంలో నరేంద్ర మోడీ హిందూ ముస్లిం మధ్య చిచ్చుపెట్టి రాజకీయాల అభివృద్ధి పొందే కుట్ర చేస్తున్నారని విమర్శించారు. బిజెపి పాలనలో అభివృద్ధి శూన్యమన్నారు. ప్రజలందరూ మతోన్మాది పార్టీ అయిన బిజెపి పార్టీని పార్లమెంటు ఎన్నికలలో ఓడించి ప్రజాస్వామాన్ని కాపాడాలని కోరారు. గ్రామంలో ప్రతి గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ అభ్యర్థి చెల్లా వంశీచంద్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం కొనసాగించారు. ఈ కార్యక్రమంలో అమరచింత మండల సిపిఐ మండల కార్యదర్శి అబ్రహం, సిపిఐ నాయకులు రాబర్ట్, నరసింహ శెట్టి, మోషి, ఎండి కుతుబ్, మల్లేష్, వెంకటేష్, అంజి తదితరులు పాల్గొన్నారు.



పోలింగ్ రోజున ఒక్క తప్పు జరుగొద్దు

- వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్



నవతెలంగాణ- వనపర్తి

ఎన్నికల నిర్వహణలో ప్రై సైడింగ్ అధికారుల దె కలక పాత్ర అని హనుమంత అనుమానం ఉన్న ఇప్పుడే నివృత్తి చేసుకోవాలని పోలింగ్ రోజున నిర్వహణలో తెలిసో తెలియకో కూడా ఒక్క తప్పు జరగడానికి వీలు లేదని వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ అన్నారు ప్రజాస్వామ్య విలువలను కాపాడటానికి ఎన్నికలను పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించడం చాలా ముఖ్యమై కలెక్టర్ అన్నారు రెండో విడత పోలింగ్ సిబ్బంది రాండమైజేషన్ తర్వాత వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గానికి కేటాయించిన పిఓలు సహాయ పీవోలకు ఎన్నికల నిర్వహణ ఈవీఎంలపై శనివారం ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు శనివారం నాడు 360 మందికి ఒక్కో తరగతి గదిలో కొంతమంది పిఓ సహాయ పీఓ లకు నిర్వహించినటువంటి శిక్షణ కార్యక్రమానికి జిల్లా ఎన్నికల అధికారి తేజస్సు నందులాల్ పవర్ అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సజిత్ గంగాధర్ తో కలిసి ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ప్రిసైడింగ్ అధికారులు సహాయ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ రోజున పాటించాల్సిన బాధ్యతలు చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్ అదనపు కలెక్టర్ ఆగాన కల్పించారు ఈవీఎంల నిర్వహణలో కానీ వివిధ రకాల ఫారాలు నింపడంలో గాని మరి ఏదైనా చిన్న అనుమానం వచ్చిన ఇక్కడే మాస్టర్ చైనా ద్వారా నివృత్తి చేసుకోవాలని వారు సూచించారు పోలింగ్ రోజున మాత్రం ఒక తప్పు జరగడానికి వీలులేదని వారన్నారు పిఓ డైరీ బాగా చదవాలని పోలింగ్ రోజున ప్రీసైటింగ్ అధికారి అక్కడి పోలీస్ స్టేషన్కు సుప్రీం భాస్కర్ ఉంటారని వారి అధికారులను తెలిపారు. ఎన్నికల ప్రశాంతంగా నిర్వహించేందుకు విధుల పట్ల కఠినంగా ఉండాలని సూచించారు ఏమైనా ఇబ్బందులు వస్తే సెక్టోరియల్ అధికారులకు తెలియజేసి సహాయం పొందాలని సూచించారు 360 మంది ప్రొసీడింగ్ సహాయ ప్రిసీడింగ్ అధికారులకు మే ఆరవ తేదీన శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఈసారి 19 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున రెండు బ్యాలెట్ యూనిట్లు ఉంటాయని ఇవియంలో ఎలా అనుసంధానం చేయాలో ఒకటికి రెండుసార్లు ఇక్కడే చేసుకోవాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రేనర్లూ కలెక్టర్ వెంట ఉన్నారు

బీరం హర్షవర్ధన్ రెడ్డి ఎన్నికల ప్రచారం



నవతెలంగాణ చిన్నంబావి

మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బెక్కెం, అమ్మపల్లి గ్రామాలలో ముఖ్య కార్యకర్తల సమావేశం లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఎన్నికల ఇంచార్జ్ మాజీ స్పోర్ట్స్అథారిటీ చైర్మన్ ఆంజనేయ గౌడ్ ఉపాధి హామీ కూలీల లను మాజీ ఎమ్మెల్యే గూడెం ,బెక్కం , అమ్మపల్లి గ్రామాలలో ఉపాది హామీ కూలీల దగ్గరికి వెళ్లి సాధ్యం కానీ హామీలతో అధికారం లోకి వచ్చినా కాంగ్రెస్ పార్టీ నాయ కులకు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రవీణ్ గారి గెలుపుతో గుణపాఠం చెప్పాలన్నారు రైతులను నమ్మించి మోసం చేసి గద్దెనెక్కిన రేవంత్‌కు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి. ఆయన అన్నారు.కేసీఆర్ హయాంలో వడ్లను గిట్టుబాటు ధరకు కొన్నాం. 500 బోనస్‌తో 2500కు కొంటామన్న ముఖ్యమంత్రి ఇప్పుడు రైతులు 1800లకే అమ్ముకుంటుంటే ఏం చేస్తున్నడు ఆయన విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కరోనా సమయంలో సైతం రైతుబంధు ఆపలేదు. ఆయన అన్నారు.రేవంత్ రెడ్డి రైతు భరోసా 15వేలు, రైతులకు. కౌలురైతులకు, 12వేలు, వ్యవసాయ కూలీలకు 12వేలు ఇస్తామని ఒక్క హామీని కూడా నెర వేర్చలేదు. పైగా 2 లక్షల రుణమాఫీ పై మాట మారుస్తూ పబ్బం గడుపు తున్నారని ఆయన ఎదవ చేశారు ముఖ్యమంత్రి ఐదు గ్యారంటీలు అమలు చేసినమంటూ మాటల గారడి చేస్తున్నాడు అని ఆయన అన్నారు.మహిళలకు రూ. 2500, తులం బంగారం, 4 వేలు, రైతులకు 500 బోనస్ వచ్చిందా ఆయన ప్రశ్నించారు ఓట్ల కోసం కాంగ్రెస్ లీడర్లు వస్తే ఓటుతో బుద్ధి చెప్పడానికి మహిళలు, సిద్ధంగా ఉన్నారు అని ఆయన అన్నారు. ప్రశ్నించే గొంతూక ప్రవీణ్ కుమార్‌ని గెలిపివ్వండి.. కాంగ్రెస్ మెడలు వంచి హామీలను అమలు చేస్తాం.అహంకారంతో కళ్లు నెత్తికెక్కిన కాంగ్రెస్ నేతలు నేలకు దిగిరావాలంటే ప్రవీణ్ కుమార్ ను పార్లమెంటుకు పంపాలి.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు , టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అతదితరులు ఉన్నారు.

రాహుల్ గాంధీ బహిరంగ సభను విజయవంతం చేద్దాం

నవతెలంగాణ వనపర్తి రూరల్

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల ఐదున ఎర్రవల్లిలో నిర్వహించేటటువంటి బహిరంగ సభకు రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్నారని ఈ భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పెద్దలు పార్టీ శ్రేణులు ప్రజాప్రతినిధులు జేడీపీటీసీలు,ఎంపీటీసీలు, కౌన్సిలర్లు ,సింగిల్ విండూ అధ్యక్షులు డైరెక్టర్లు మాజీ అధ్యక్షులు మాజీ డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గ్రామ అధ్యక్షులు ఎస్సీ ఎస్టీ బీసీ సెల్ మహిళ సంఘం అధ్యక్షులు జిల్లా యువజన సంఘం అధ్యక్షులు యువకులు భారీ ఎత్తున ఈ సమావేశానికి హాజరవ్వాలని వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే తుడిమేగారెడ్డి పిలుపునిచ్చారు

పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీని ఓడించండి

-సీపీఐ ఎం ఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు సిహెచ్ రామచందర్.

అమరచింత: ఈనెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి ని ఓడించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు సిహెచ్ రామచందర్ పిలుపునిచ్చారు. శనివారం అమర్చిత మున్సిపాలిటీలోని మార్క్స్ భవనంలో జిల్లా కార్యకర్తల విస్తృత సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేండ్ల బిజెపి పరిపాలనలో దేశాన్ని అధోగతి పాలు చేశారని విమర్శించారు. కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ దేశ ప్రధాని ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేటు శక్తులకు దారాదత్తం చేశారని ఆయన విమర్శించారు. కార్మిక చట్టాలను రద్దు చేస్తూ 44 చట్టాలను నాలుగు కోడ్ లుగా సవరించి కార్మిక వర్గానికి తీవ్ర నష్టం చేసిందని ఆందోళన చెందారు. కార్మిక కర్షక వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు ప్రజలందరూ ఐక్యమత్యంగా ఉండి బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు హనుమంతు, ప్రసాద్, రాజన్న, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

11 మందికి రక్తపోటు మధుమేహం పరీక్షలు



నవతెలంగాణ వనపర్తి రూరల్

శనివారం నాడు వనపర్తి జిల్లా కేంద్రంలోని స్టార్ ఫంక్షన్ హాల్ నందు హజ్ యాత్రకు వెళుతున్నటువంటి 11 మందికి హెల్త్ చెకప్ లో భాగంగా రక్తపోటు మధుమేహం పరీక్షలు నిర్వహించి వారికి మూడు ప్రాణాంతకమైనటువంటి వ్యాక్సిన్లు వేయడం జరిగిందని జిల్లా ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు పివిసి వ్యాక్సినేషన్ అనగా ప్రాణాంతకంగా మారిన నిమోనియా వ్యాధులను అరికట్టేందుకు ఇచ్చే వ్యాక్సిన్ అని ఓపివి ఓరల్ వంతులు శరీరం పైన నొప్పులు ఇన్ఫ్లుజన్ వ్యాక్సిన్ ఇవ్వడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో డిఐఓ డాక్టర్ పరిమళ ఆర్బీఎస్కే డాక్టర్స్ మధు చంద్రయ్య అశోక్ నరసింహారావు రత్నాకర్ రాము ఏఎన్ఎంలు పాల్గొన్నారు

ఓటర్లను ప్రభావితం చేసే సందేశాలను పసిగట్టాలి



నవతెలంగాణ వనపర్తి రూరల్

సోషల్ మీడియా ద్వారా ఓటర్లను ప్రభావితం చేసే వీడియోలను సందెషాలను పకడ్బందీగా పసిగట్టి అభ్యర్థి ఖాతాలో జమ చేయాలని నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం సౌరబ్ అన్నారు శనివారం నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం వ్యాయా పరిశీలకులు సౌరవ్ వనపర్తి జిల్లాలు సందర్శించి జిల్లా కలెక్టర్లతో సమావేశం అయ్యారు అనంతరం వనపర్తి జిల్లా అదనప కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ ద్వారా ప్రకటనలు ఫేట్ న్యూస్ సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలు ఏ విధంగా పర్యవేక్షిస్తున్నారు ఇప్పటివరకు ఎన్ని ప్రకటనలు గుర్తించారు. అనేటటువంటి వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు సమీకృత కంట్రోల్ రూమ్ను పరిశీలించి ఎస్ఎస్‌టి బృందాల పనితీరును పరిశీలించారు సి విజిల్ యాప్ ద్వారా 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వచ్చిన ఫిర్యాదులు పరిష్కరించిన సమయాన్ని ఆన్లైన్ ద్వారా పరిశీలించి ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం అకౌంట్స్ బృందంతో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమావళి కచ్చితంగా అమలు చేయాలని షాడో రిజిస్టర్లు ఎప్పటికప్పుడు పరిశీలించి తమ వద్ద ఉన్న రికార్డులతో సరిచూసుకోవాలని ఆయన ఆదేశించారు పోటీల్లో ఉన్న అభ్యర్థుల ఖర్చు ఎన్నికల వ్యాయాయాల లెక్కింపు పై ప్రత్యేక దృష్టి సారించాలని బ్యాంకు లావాదేవీలపై ప్రత్యేక నిగా పెట్టాలని అనుమానిత లావాదేవీలను గుర్తించి వారిపై నిఘా పెట్టాలని ఆయన అన్నారు 10 లక్షల కన్నా ఎక్కువ డబ్బులు ఏదైనా బ్యాంకు నుండి విత్ డ్రా అవుతుందా బ్యాంకు ద్వారా డబ్బు సరఫరా చేసే వాహనాల్లో సరైన లెక్కలు సంబంధించిన క్యూఆర్ కోడ్ ఉందా అనేది చూడాలని ఆయన సూచించారు సి విజయ్ యాప్ ద్వారా స్వీకరించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఆయన సూచించారు ఆయన వెంట అదనపు కలెక్టర్, ఏవో భాను ప్రకాష్ ,డి పి ఆర్ సీతారాం నాయక్ ఉన్నారు

ముమ్మరంగా పార్లమెంట్ ఎన్నికల ప్రచారం



అమరచింత: మహబూబ్ నగర్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీ చందు రెడ్డిని గెలిపించాలని అభ్యర్థిస్తూ శనివారం అమరచింత మున్సిపాలిటీలో కాంగ్రెస్ శ్రేణులు విస్తృతంగా ప్రచారం చేస్తూ తిరిగారు. పట్టణంలోని ఒకటవ వార్డు నుంచి పది వార్డులలో ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా చేశారు. కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయుబ్ ఖాన్ ఆధ్వర్యంలో 1,2,3,4,8 వార్డులలో ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తూ ప్రతి ఇంటి ఇంటికి తిరుగుతూ ఓటర్లకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను అన్నిటిని నెరవేరుస్తామని హామీ ఇస్తూ ప్రచారం కొనసాగించారు, ప్రజల సమస్యలను తెలుసుకుంటూ పట్టణంలోని ప్రతి వార్డులలో కాంగ్రెస్ శ్రేణులు విస్తృతంగా గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్రెడ్డిని గెలిపించాలని కోరుతూ ప్రచారాన్ని కొనసాగించారు. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, మాజీ ఎంపిటిసి మహంకాల విష్ణు, పోసిరి గారి విష్ణు, వెంకటేశ్వర్ రెడ్డి, దుబాయ్ మైనద్దీన్, లక్ష్మీకాంతరెడ్డి, ప్రకాశం, పోతు శ్రీధర్, పారుపల్లి శ్రీనివాసులు, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ : ఆత్మకూరు పట్టణ మరియు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాబోయే పార్లమెంటు ఎన్నికలలో అభ్యర్థి వంశీచంద్ రెడ్డి గారి గుర్తు చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆత్మకూరు పట్టణంలో రెండో వార్డు నందు హాజ్మత్ ,బాల గౌడ్, బంగారు భాస్కర్, దామోదర్ ,శ్రీనివాసులు, మరియు ఆరో వార్డు నందు శంకర్, బుచ్చన్న ,నరసింహ, మేదరి శ్రీనివాసులు, పదో వార్డు నందు సుదర్శనయ్య, శంషీద్, జహంగీర్, గోపాల్ యాదవ్, మాజీ ఎంపిటిసి శారదా శివన్న టాంక్ ఆంజనేయులు, బాలకిష్ట పురం నందు మాజీ సర్పంచ్ తుకారం నాయక్, మొబైల్ కాజా ,మహిమోద్ ,వెంకటేష్, చిరంజీవి, తూమ్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు గ్రామంలో మండ్ల ఖాజా, సత్యన్న, ఆరేపల్లి గ్రామంలో ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ ,మాజీ మండల అధ్యక్షులు రహమతుల్లా ,నియోజకవర్గం నాయకులు తులసిరాజు, గద్వాల శ్రీనివాసులు, దేవరాజు, తదితరులు పాల్గొన్నారు.

మండలంలో ఖాళీ అవుతున్న బీఆర్ఎస్



నవతెలంగాణ పెబ్బేరు

పెబ్బేరు మండలంలో టిఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతుందని, రోజురోజుకు కాంగ్రెస్ పార్టీలోకి వలసలు పెరుగుతున్నాయి. శనివారం పెబ్బేరు ఎంపీపీ శైలజ కురుమూర్తి తో పాటు అయ్యవారిపల్లె ప్రస్తుత మాజీ సర్పంచ్ స్వాతి ప్రభాకర్ గౌడ్ మాజీ సర్పంచ్ లక్ష్మీ దేవమ్మ తిప్పాయపల్లి ప్రస్తుత మాజీ సర్పంచ్ రమా మహేశ్వర్ రెడ్డి తో పటు మరో 200 మంది బీఅర్ఎస్ నాయకులు కార్యకర్తలు వనపర్తి ఎమ్మెల్యే తుడి మెగా రడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వనపర్తి పట్టణంలోని నంది హిల్స్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చేపట్టిన చేరికల కార్యక్రమంలో వీరికి వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి కాంగ్రెస్ పార్టీ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ శైలజ మాట్లాడుతూ బీజేపీ పాలనలో పదవులు అలంకార ప్రాయంగానే మిగిలిపోయాయి తప్ప ప్రజా సేవ చేసేందుకు ఏ విధంగా పనికి రాలేదని ఆమె వాపోయారు. సర్పంచులు మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి పనుల్లో తాము ఎల్లవేళలా అందుబాటు ఉంటుంది గ్రామాభివృద్ధికి కృషి చేశామని అలాంటి మాకు ఇక్కడ గౌరవం దక్కలేదన్నారు.ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరికి గౌరవం దక్కుతోందని ఆత్మగౌరవం చంపుకుని మెలగాల్సిన అవసరం లేదని అన్నారు. కార్యక్రమంలో పెబ్బేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, భాను ప్రకాష్ రెడ్డి, రంగాపురం రామచంద్రారెడ్డి, యాపర్ల రాంరెడ్డి, మహేశ్వర్ రెడ్డి, రంజిత్ కుమార్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో పారిశుధ్య కార్మికుడి హల్ చల్

- ఫిర్యాదులు చేసిన గ్రామస్తులు...



నవతెలంగాణ - మదనాపురం

ఎన్నికల నియమావళిని పాటించకుండా విరుద్ధంగా ప్రచారాలు చేస్తున్న పారిశుధ్య కార్మికుడిపై చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులకు శనివారం దంతనూర్ గ్రామస్తులు పిర్యాదులు చేశారు. మదనాపురం మండలంలోని దంతనూర్ గ్రామ పారిశుధ్య కార్మికుడు ఎస్.చిన్న రాములు తండ్రి చంద్రయ్య గ్రామ పంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ గా పని చేస్తున్నాడన్నారు.ప్రస్తుతం ఆయన ఒక పార్టీలో ప్రచారం చేస్తూ గ్రామస్తులను అయోమయానికి గురి చేస్తున్నట్లు వెల్లడించారు.ఇంతకు ముందు కూడా అతనికి పలుమార్లు కొన్ని సూచనలను తెలిపిన వినకుండా పారిశుధ్య కార్మికుడినైన నన్ను ఎవరేం చేయలేరు అన్నట్లు ధీమాగా కొందరితో వివరించినట్లు పేర్కొన్నారు. అలాంటి వ్యక్తిపై గ్రామ ప్రజలు తీవ్ర అవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు.నియమ నిబంధనలు పాటించకుండా ఎన్నికల ప్రచారం చేస్తూ ప్రజలను ఇబ్బందులో పడేస్తున్న అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు అధికారులను కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
ఆదివారం | మే 05, 2024 | www.navatelangana.com

నేడు విద్యుత్ అంతరాయం : విద్యుత్ ఏఈ

నవతెలంగాణ- తెలకపల్లి

మండల పరిధిలోని రాకొండ 33కె.వికి సంబంధించి విద్యుత్ సరఫరా మరమ్మత్తు నిమిత్తం చెట్లు కొట్టేందుకు ఆదివారం సాయంత్రం 4:45 నుండి 6:45 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ శాంతన్ తేజ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని 33/11 కె.వి సబ్‌స్టేషన్ల పరిధిలోని గోలగుండం, పెద్దూరు గ్రామాలకు విద్యుత్ సరఫరాలలో అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ తెలిపారు. కాబట్టి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని వారు కోరారు.

పోతేపల్లి హనుమాన్ గుడి నిర్మాణాని విరాళం



నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని హనుమాన్ దేవాలయం నిర్మాణానికి గ్రామానికి చెందిన మాజీ సైనికులు లింగమయ్య గౌడ్ రూ.50వేల విరాళం ఆలయ కమిటీకి శనివారం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ వావిల్ల వెంకటమ్మ, సత్యనారాయణ, కిరణ్ కుమార్, వెంకటయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

కుప్పగండ్లలో చలివేంద్రం



నవతెలంగాణ - వెల్దండ

మండల పరిధిలోని కుప్పగండ్లలో శనివారం కుప్పగండ్ల మాజీ సర్పంచ్ మొక్తాల శేఖర్ జన్మదిన సందర్భంగా శేఖర్ అభిమానులు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మాజీ సర్పంచ్ శేఖర్ ప్రారంభించారు. వేసవి కాలం కావడంతో ప్రజలకు మంచినీరు అందించడం హర్షించత్తగిన విషయమని శేఖర్ అన్నారు. శేఖర్‌కు గ్రామస్తులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో శ్రీనివాస్ యాదవ్, నరసింహ, అల్లాజీ, లక్ష్మయ్య, గోరటి రాములు, వెంకటయ్య గౌడ్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ- వెల్దండ

మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన లింగం మహేష్ యాదవ్ బ్రెయిన్ ట్యూమర్‌తో శనివారం మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు వెల్దండ మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి, సంజీవ్ యాదవ్, సురేందర్ రెడ్డిలు గ్రామానికి వెళ్లి మృతుడు మహేష్ మృతదేహంపై పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశాల ప్రకారం మృతుడు మహేష్ భార్యకు త్వరలో వేయనున్న ఇందిరమ్మ కమిటీలో వాలంటీర్ ఉద్యోగం కల్పిస్తామని వారు హామీ ఇచ్చారు.

గొడ్డలితో దాడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-అచ్చంపేట

గొడ్డలితో దాడి చేయడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన లింగాల మండలంలో చోటు చేసుకుంది. తెలిసిన వివరాల ప్రకారం మండల పరిధిలోని చెన్నంపల్లి మేకల కాపరి శివశంకర్, మల్లాజీ ఇద్దరు వ్యవసాయ పొలంలో వాగ్వివదం చేసుకున్నారు. క్షణికావేశంలో పశువుల కాపరి శివశంకర్ గొడ్డలితో మల్లాదిపై దాడి చేశారు. దీంతో మల్లాజీ అక్కడ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న అచ్చంపేట సీఐ రవీందర్, ఎస్సై జగన్మోహన్ సంఘటన స్థానానికి వెళ్లి వివరాల సేకరించారు.

నాగర్‌కర్నూల్ ఎంపీగా ఆర్ఎస్పీని గెలిపించండి

- మాజీ ఎమ్మెల్యే బాలరాజు



నవ తెలంగాణ-అచ్చంపేట

నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యునిగా ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్‌ను గెలిపించాలని ప్రజలకు ఓటర్లకు మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు విజ్ఞప్తి చేశారు. శనివారం పట్టణంలోని 19వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్యారెంటీల పథకాలతో ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రతినెల కుటుంబంలో ప్రతి మహిళకు రూ.2500 ఇస్తామని ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ బలపరిచిన ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్‌కు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్, కౌన్సిలర్లు తగురం శీను, రమేష్ రావు, నాయకులు సుంకరి బాలరాజు, శ్రీనివాస్ గౌడ్ అశోక్ ఉన్నారు.

హోంగార్డ్ సుదర్శన్ పాండ్యను సన్మానం



నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

జిల్లాలోని పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తూ పదవి విరమణ పొందిన హోంగార్డ్ సుదర్శన్ పాండ్య(311)ను ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఘనంగా సన్మానించారు. 24ఏండ్లుగా నిబద్ధత కలిగిన మంచి సర్వీస్ అందించినందుకు ఎస్పీ తోపాటు సహచర హోంగార్డులు, కార్యాలయ సిబ్బంది అభినందించారు. అందరితో స్నేహశీలిగా మెలిగిన విధంగా, మిగతా జీవితాన్ని తన కుటుంబంతో, బంధుమిత్రులతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని కోరారు. ఏమైనా మెడికల్‌కు సంబంధించిన ఇబ్బందులు వస్తే తమ నోటీసుకి తేవాలని మెడికల్ విషయంలో తప్పకుండా హెల్ప్ చేస్తామని ఎస్పీ చెప్పారు. హోంగార్డ్ సుదర్శన్ పాండ్యాను గవర్నమెంట్ వెహికల్‌లో తన ఇంటి దగ్గర దించి రావాల్సిందిగా సిబ్బందిని ఆదేశించారు. హోంగార్డులు కానిస్టేబుల్‌కు సరిపడా డ్యూటీలు చేస్తున్నారని వారి సేవలను ఎస్పీ కొనియాడారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సిహెచ్.రామేశ్వర్, ఏఆర్ డీఎస్పీ చారి, ఆర్ఐ జగన్, ఆర్ఎస్ఐ గౌస్ పాషా, ఎస్పీ సీసీ బాలరాజు, హోంగార్డులు పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం.. కేసు నమోదు



నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ మండల పరిధిలోని ఊరుకొండ పేట గ్రామానికి చెందిన కప్పేర అనూష(23) భర్త ఆంజనేయులు, కులం ఎస్సీ బుడగ జంగం అనే గృహిణి శుక్రవారం అర్ధరాత్రి ఇంటి నుంచి వెళ్ళిపోయిందని భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పీ.వీరబాబు తెలిపారు. అదృశ్యమైన మహిళ అనూష భర్త ఆంజనేయులు చుట్టుపక్కల, బంధువుల దగ్గర వెతికినా ఆమె ఆచూకీ తెలియ రాలేదని, ఆంజనేయులు తన భార్య ఇంటి నుంచి పోయిన విషయంలో ఒక వ్యక్తి పైన అనుమానం వ్యక్తం చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. అదృశ్యమైన అనూష ఎక్కడైనా కనిపించినచో సెల్ నంబర్ 8712657754 ఫోన్ ఫోన్ చేసి సమాచారం తెలుపగలరని ఊరుకొండ ఎస్సై తెలిపారు.

ఉపాధి కూలీలందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

- డీఆర్‌డీఏ పీడీ ఓబులేష్



నవ తెలంగాణ - పెద్దకొత్తపల్లి

ఉపాధి కూలీలు అందరూ ఈనెల 13న నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎంపీ ఎలక్షన్లలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని డీఆర్‌డీఏ పీడీ ఓబులేష్ సూచించారు. శనివారం మండల కేంద్రాల్లోని వడ్లోనికుంటలో జరుగుతున్న ఉపాధి కూలీల పనులను డీఆర్‌డీఏ పీడీ ఓబులేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఎండాకాలం కావడంతో, గత కొంత కాలంగా ఎండలు తీవ్రంగా ఉన్నాయన్నారు. అదేవిధంగా వడగాల్పులు కూడా వీస్తున్నాయన్నారు. అందుకోసం అధికారులు అప్రమత్తంగా ఉండి ఉపాధి కూలీలకు అప్రమత్తం చేయాలన్నారు. ఉపాధి కూలీల పట్ల జాగ్రత్తలు తీసుకునేటట్లు చూడాలని అధికారులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామపంచాయతీ సెక్రటరీ నాగ శేషయ్య, ఏపీవో మంజుల, ఎస్సీఎం కో-ఆర్డినేటర్ ఉషన్న టెక్నికల్ అసిస్టెంట్ మణిరావు, ఫీల్డ్ అసిస్టెంట్ విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంల రెండవ విడత ర్యాండమైజేషన్

- ఎన్నికలసాధారణ పరిశీలకులు రుచేస్ జైవన్షీ, రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్

నవతెలంగాణ - కందనూలు

ఈవీఎంల రెండవ విడత ర్యాండమైజేషన్, ఎన్నికల సాధారణ పరిశీలకులు, రుచేస్ జైవన్షీ, రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్‌కుమార్, శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఎన్నికల సాధారణ పరిశీలకులు రుచేస్ జైవన్షీ సమక్షంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల ఎదుట ఈవీఎంల సెకండ్ ర్యాండమైజేషన్‌ని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్‌కుమార్ జరిపారు. నాగర్‌కర్నూల్ పార్లమెంటు సెగ్మెంట్‌లోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని పోలింగ్ కేంద్రాలకు కేటాయించే బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూని



ట్లు, వీవీ.ప్యాట్ యంత్రాల ర్యాండమైజేషన్ పూర్తి చేశారు. ఈ ప్రక్రియ గురించి కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు, అభ్యర్థులకు వివరిస్తూ, ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా స్క్రీన్ పై పారదర్శకంగా చూపించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా ఈవీఎం యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించడం జరిగిందన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆన్‌లైన్ విధానం ద్వారా పారదర్శకంగా ర్యాండంమై జేషన్ నిర్వహించి కేటాయించడం జరిగిందన్నారు. రెండవ ర్యాండమైజేషన్‌కు సంబంధించిన హర్డ్ కాపీలు, సాఫ్ట్ కాపీలు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనలను తు.చ తప్పకుండ పాటిస్తూ, పూర్తి పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ ప్రక్రియను చేపడుతున్నామని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపారు. ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

బీజేపీ బందిఖానా నుండి దేశాన్ని విముక్తి చేద్దాం

- మండల కార్యదర్శి బి.శివవర్మ

నవతెలంగాణ - కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండల కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించాలని బుక్లెట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా బి.శివ వర్మ మాట్లాడుతూ మతతత్వ బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను ఓడించి ఇండియా కూటమి అభ్యర్థి మల్లు



రవిని గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పదేండ్ల మోడీ పాలన ప్రజా సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఎమర్జెన్సీని మించిన నియంతృత్వ పోకడలు పోతూ రాజ్యాంగ మౌలిక సూత్రాలైన ప్రజా స్వామ్యం, లౌకిక విలువల మీద దాడి చేస్తున్నది. మతం పేరుతో రాముడు పేరుతో ప్రజల దృష్టిని మరలిస్తున్నది. ఈసారి అధికారంలో వస్తే రాజ్యాంగాన్ని మార్చి మత రాజ్యాన్ని స్థాపించాలని ప్రయత్నిస్తున్నది. అధికారంలోకి రాక ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకపోగా ధరలు విపరీతంగా పెంచి పేద ప్రజల నడ్డి విరుస్తున్న బీజేపీని ఓడించి పాతాళంలోకి పాతి పెట్టాలన్నారు. ఎన్నికల్లో బీజేపీపి ఓడించాలని కాంగ్రెస్‌తో కలిసి సీపీఐ(ఎం) ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థల్ని కార్పోరేట్లకు కారు వచ్చావు కదా అమ్మి వేసి, సాధారణ ప్రజలు వాడుతున్న నిత్యావసరాల ధరలపై జీఎస్టీ విధించి పేదల సొమ్మును దోచుకుని ధనవంతులకు కట్టబెడు తున్నారని కేంద్ర ప్రభుత్వ విధానాలపై విరుచుకుపడ్డారు. ఇండియా కూటమి బలపరిచిన అభ్యర్థి మల్లు రవి గెలుపు కోసం సీపీఐ(ఎం) కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎండి.సలీం, ఎం.తారా సింగ్, జల్లాపురం సురేందర్, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ ఇంటింటికి ప్రచారం

నవతెలంగాణ - ఉప్పునుంతల

నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవి గెలుపు కొరకు శనివారం ఇంటింటి ప్రచారంలో భాగంగా ఉప్పునుంతలలో ఇంటింటికి తిరిగి ఓటర్లకు కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని, కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు ఎంపీ అభ్యర్థిని గెలిపించుకోవాలని గ్రామాల్లో విస్తృత ప్రచారం చేశారు. అనుపటి నిరంజన్ హోటల్ వద్ద మండల అధ్యక్షులు కట్టా అనంతరెడ్డి దోష వేశారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతగల శ్రీను, బీసీ సెల్ అధ్యక్షులు మడ్డీ తిరుపతి గౌడ్, మండల యూత్ ఇంచార్జ్ అంతటి శేఖర్ గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ ఆలూరి శీను, మాల మహానాడు నాయకులు పాతుకుల రామచంద్రయ్య, పాతుకుల నిరంజన్, మాజీ వార్డు మెంబర్లు భాస్కర్, బొల్లె వీరస్వామి, బొల్లె వెంకటయ్య, బి.భాస్కర్, బొల్లె నర్సయ్య, బొల్లె వెంకటయ్య, అంబేద్కర్ సంఘం నాయకులు బొల్లె లక్ష్మయ్య, బొల్లె బాల నరసింహ, కదిరి జంగయ్య, మొగిలి జంగయ్య, బొల్లె బాలయ్య, మధునాగుల శీను, బొల్లె మల్లయ్య పాల్గొన్నారు. అనంతరం రాయిచెడులో కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు, ప్రతి ఇంటికి వెళ్లి విస్తృత ప్రచారం చేశారు. పార్లమెంటు ఎంపీ అభ్యర్థి మల్లు రవి అత్యధిక ఓట్లతో గెలిపించి పార్లమెంట్ స్థానాన్నికి పంపించే బాధ్యత మన అందరిపై ఉందని ఐదు గ్యారంటీలా హామీలపై ఓటర్లకు వివరించారు.

నాగర్‌కర్నూల్ ప్రజల సుభిక్షం కోసం ప్రార్థించాలి

- ఎమ్మెల్యే డాక్టర్ కుచుకుళ్ళ రాజేష్ రెడ్డి
- హజ్ యాత్రికులకు టీకాలు

నవతెలంగాణ - కందనూలు

నాగర్‌కర్నూల్ ప్రజల సుభిక్షం కోసం ప్రార్థించాలని ఎమ్మెల్యే డాక్టర్ కుచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు. శనివారం రూబీ గార్డెన్‌లో జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షుడు షేఖ్ ఫరీద్ అహ్మద్ అధ్యక్షతన జరిగిన శిక్షణ శిబిరానికి డాక్టర్ కుచుకుళ్ళ రాజేష్ రెడ్డి ముఖ్యాఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ ముస్లింలు పవిత్రంగా భావించే హజ్ యాత్రలో దేశం కోసం రాష్ట్రం కోసం పుట్టిన గడ్డ కోసం మంచి జరగాలని అల్లాతో ప్రార్థించాలని కోరారు. నిష్టతో హజ్ యాత్రను పూర్తి చేసుకోవాలని, క్షేమంగా వెళ్లి రావాలని ఆయన ఆకాంక్షి హజ్ యాత్రకు వెళుతున్న వారిని అయన అభినందించారు. అనంతరం ఆయన వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో కలిసి హజ్ యాత్రకు వెళ్లే



వారికి టీకాలు వేశారు.

ఆధ్యాత్మిక చింతనతో మెలగాలి..

ఈ సంద్భంగా మహబూబ్‌నగర్‌కు చెందిన జామియా నిజామియ కుచెందిన అలీమ్ ముఫ్తి ముహమ్మద్ హఫీజ్ ఫైజు ద్దీన్ మాట్లాడుతూ హజ్ యాత్రకు వెళ్లిన సమయంలో యాత్రికులు హజ్ సందర్భంగా చేపట్టబోయే కార్యక్రమాలను నిష్టతో పూర్తి చేయాలన్నారు. ఒక్క మంచి కార్యానికి 70 రెట్లు అధికంగా పుణ్యం వస్తుందని తెలిపారు. హజ్ యాత్రకు వెళ్లిన తర్వాత ఇబాదత్‌ను నిష్టతో చేయాలన్నారు. హజ్ యాత్రలో చేపట్టే కార్యక్రమాలను ఆయన కళ్లకు కట్టినట్లు వివరించారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా నుండి యాత్రకు వెళ్తున్న కొల్లాపూర్, అచ్చంపేట, కల్వకుర్తి, నాగర్‌కర్నూల్



ప్రాంతాలకు చెందిన భక్తులు, హజ్ సొసైటీ బాధ్యులు ముహమ్మద్ ఇబ్రహీం, మహ్మద్ అబ్దుల్ హక్, శుకుర్, అమీర్, పాషా, నూరుల్, హాఫీలతో పాటు కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు హబీబ్ ఉర్ రెహమాన్, కౌన్సిలర్‌లు కావాలి శ్రీనివాసులు, ముహమ్మద్ నిజాం, మహమ్మద్ ఖాదర్, ముస్లిం మత పెద్దలు ముహమ్మద్ సాదిక్ పాషా, యాకూబ్ బాబాజీర్‌లతోపాటు హజ్ సొసైటీ బాధ్యతలు, తదితరులు పాల్గొన్నారు.

కల్లాలు ఏర్పాటు చేయని డబ్బును వాపస్ ఇవ్వాలి

- ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి



నవతెలంగాణ - తిమ్మాజిపేట

రైతులకు కల్లాలు ఏర్పాటు చేస్తామని ఏడాది క్రితమే గ్రామానికి చెందిన ఓ కాంట్రాక్టర్ డబ్బులు తీసుకున్నాడని కల్లాల ఏర్పాటు చేయలేదని అట్టి డబ్బును వాపస్ కూడా ఇవ్వడం లేదని, డబ్బులు వాపస్ ఇవ్వాలని ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. గ్రామాలలో మంచినీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పది శాఖలకు సంబంధించిన అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు. భగీరథ ద్వారా వచ్చే మంచినీరు సరిపోవడం లేదని మండుతున్న ఎండల కారణంగా తాగునీటి సమస్యలు ఉన్నాయని ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని చేగుంట ఎంపీటీసీ కిల్లె మల్లయ్య అధికారులను కోరారు. అదేవిధం గా పోతిరెడ్డిపల్లిలోనూ పనులు అసంపూర్తిగానే ఉన్నాయన్నారు. అలాగే ఎన్ఆర్ఈజీఎస్‌లో పనికి వెళ్లకుండా కూలీలు ఇంటి దగ్గరనే ఉండి అటెండెన్స్ వేసుకుంటున్నారని, వీటికి అడ్డుకట్ట వేయాలని సంబంధిత అధికారికి వైస్ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్ అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఉపాధి కూలీలకు కనీస వసతులు ఏర్పాటు చేసి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని పలువురు సభ్యులు వైద్య సిబ్బందిని కోరారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ దయాకర్ రెడ్డి, ఎంపీడీవో లక్ష్మీదేవి, ఎంఈఓ శ్రీనివాసులు, విద్యుత్ ఏఈ సాయన్న గౌడ్, పశు వైద్య అధికారులు శివరాజ్, శ్రీవాణి, ఏపీఎం శ్రీహరి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

మంచినీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి

- మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

నాలుగు నెలలైనా హామీలను నెరవేర్చలేని కాంగ్రెస్‌కు, పదేళ్ల పాలించి ప్రజలకు ఒక్క మేలు చేయని బీజేపీకి ఓటు వేయొద్దని శనివారం చందు పట్ల, గన్యాగుల, పెద్ద ముద్దునూరు గ్రామాల ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ప్రజలను కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బోర్లలో, బావులలో, కొళాయిలలో నీళు లేవని, పంటలు ఎండినవి కరెంటు కోతలు ఏర్పడ్డవని ఘాటుగా విమర్శించారు. ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి రైతులకు రైతుబంధు, కౌలు



రైతులకు, వ్యవసాయ కూలీలకు ఇస్తానన్న డబ్బులు ఎగ్గొట్టాడని ఎద్దేవ చేశారు. అవ్వ తాతలకు రూ.4 వేల పింఛన్ ఇస్తానని, మహిళలకు రూ.2500 ఇస్తానని చెప్పి బాకీ పెట్టిండన్నాడు. కేసీఆర్ అయామ్‌లో వడ్లను గిట్టుబాటు ధరకు కొన్నాం. రూ.500 బోనస్‌తో 2,519 రేవంత్ రెడ్డి, ఇప్పుడు రైతులు 1800కే అమ్ముతుంటే ఏం చేస్తున్నాడని ప్రశ్నించారు. ఓట్ల కోసం కాంగ్రెస్ లీడర్లు వస్తే ఓట్లతో బుద్ధి చెప్పడానికి రెడీగా ఉండాలని సూచించారు. రేవంత్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని పార్లమెంటు ఎన్నికల్లో ఓడిపోతే పదవి పోతుందని, రకరకాల గారడి మాటలు మాట్లాడుతున్నాడని విమర్శించారు. దేవుళ్లపై ఒట్టు పెట్టుకుంటూ రిజర్వేషన్లను రద్దు చేస్తారంటూ సెంటిమెంటల్ మాట్లాడుతున్నాడని విమర్శించారు. మే 13న జరగబోయే ఎన్నికలలో ప్రశ్నించే గొంతుకులను గెలువనివ్వండని, కాంగ్రెస్ మెడలు వంచి హామీలను అమలు చేపిస్తామని చెప్పారు. అహంకారంతో కళ్ళు నెత్తికెక్కిన కాంగ్రెస్ నేతల కాళ్లు నేలకు దిగి రావాలం టే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు ఓటు వేసి పార్లమెం టుకు ఎన్నుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రచారంలో రిజర్వాయర్ లొల్లి

నవతెలంగాణ - బల్మూరు

పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం రాత్రి మండల కేంద్రం బల్మూరులో బీఆర్ఎస్ రోడ్ షో ప్రచార సభ నిర్వహించారు. ప్రచార కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాట్లాడుతుండగా.. స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అడ్డుపడుతూ లొల్లికి దిగారు. బల్మూరు రైతుల వ్యవసాయ భూములు రిజర్వాయర్లో కలిపారు అంటూ, రిజర్వాయర్ నిర్మాణానికి అనుమతులు తెచ్చింది బీఆర్ఎస్ వారే అని, భూములు కోల్పోతే ఊరు విడిచి పోవడానికి కారణం నీవే అంటూ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ ఉద్దేశించి ఆందోళనకు దిగారు. ఇది గమనించిన బీఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలతో వాగ్ వివాదానికి దిగారు. ఇప్పుడు అధికారంలో మీ కాంగ్రెస్ పార్టీ ఉంది కదా రిజర్వాయర్ నిర్మాణం ఆపమనండి అంటూ డిఆర్ఎస్ నాయకులు వాదించగా, యధావిధిగా రిజర్వాయర్ నిర్మాణానికి అనుమతులు వచ్చాక చేసేది ఏముందని కాంగ్రెస్ వారు ఒకరినొకరు దూషించుకున్న సంఘటన జరిగింది. ఇరువర్గాల వారు నీవే.. అంటూ నీవే.. అంటూ ఒకరినొకరు తోపులాడుకుంటుండగా ఘర్షణ వాతావరణం నెలకొన్నది. విషయం గమనించిన పోలీసులు ఇరువర్గాల వారిని చెదరగొట్టారు. రసాభాసగా మారిన బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం పట్ల.. ఈ లొల్లి అంతటికి బల్మూరు సమీపాన రిజర్వాయర్ నిర్మిస్తారనే.. ఇందుకు గువ్వల బాలరాజే కారణమంటూ పలువురు రైతులు ప్రజలు చర్చించుకోవడం వినిపించింది. ఇదిలా ఉండగా బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం సజావుగా సాగకుండా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రిజర్వాయర్ పేరుతో అల్లరి చేస్తున్నారని ఇది ఎంత వరకు సమంజసం అని, ప్రజల స్పందన చూడలేకే ఇలాంటి పనులు చేస్తున్నారని విమర్శించారు. ఇది



ఇలా ఉండగా రాత్రి సమయాలలో ఎన్నికల ప్రచారాలు నిర్వహిస్తే ఇరు వర్గాల నుండి ఇలాంటి సమస్యలు ఎదురు కావడం మామూలే ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసులు తెలిపారు .ఏది ఏమైనప్పటికీ రిజర్వాయర్ నిర్మాణం పట్ల బల్మూరు, అనంతవరం, మైలారం, గ్రామాల ప్రజలు సర్వత్ర నిరసన వ్యక్తం చేస్తున్న విషయం తెలిసింది కదా..అంటూ పలువురు నిరసన అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

'విశ్రాంత ఉద్యోగులు మీ సమస్యల పరిష్కారానికి మేమున్నాం'



నవతెలంగాణ - కందనూలు

నాగర్‌కర్నూల్ విశ్రాంత ఉద్యోగస్తుల సంఘం జిల్లా సర్వసభ్య సమావేశం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు జే.రామచంద్ర రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. అధ్యక్షులు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా దాదాపు 4వేల మంది విశ్రాంత ఉద్యోగస్తులు ఉన్నారని వారికోసం తమ సంస్థ ఆరు శాఖలను కలిగి ఉండి వారి సమస్యలను వెంటవెంటనే పరిష్కరిస్తున్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా నాగర్‌కర్నూలు, అచ్చంపేట కల్వకుర్తి, కొల్లాపూర్, బిజినేపల్లి, పాలెం శాఖలు సేవాభావం కలిగిన అధ్యక్ష, కార్యదర్శులచే చక్కగా నడపబడుతున్నాయన్నారు. విశ్రాంత ఉద్యోగస్తులు ఏవైనా సమస్యలు వస్తే వెంటనే ఆయా శాఖలను సంప్రదించి పరిష్కారం సాధించుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శ్రీధర్ తన నివేదికను అందజేస్తూ గత సంవత్సరం కాలంగా వివిధ రకాలైన 56 సేవా కార్యక్రమాలను జిల్లాలో నిర్వహిస్తున్న మొదటి సంఘంగా ఉన్నామన్నారు. విశ్రాంత ఉద్యోగస్తుల సామూహిక సమస్యలైన వ్యక్తిగత సమస్యలైన వెంటనే తమ దృష్టికి వచ్చినటువంటి వాటిని పరిష్క రింప చేస్తున్నామని కోరుతూ నూతనంగా రిటైర్ అయిన ఉద్యోగస్తులు అతి పెద్ద విశ్రాంత ఉద్యోగస్తుల సంఘమైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘంలో సభ్యత్వం పొంది తమ సేవలను వినియోగించుకోవాలన్నారు. అదే విధంగా అన్ని అనుబంధ శాఖలు చక్కగా పనిచేయడం వల్ల సభ్యులకు చక్కటి సేవలు లభిస్తున్నందుకు సంతృప్తిని వ్యక్తం చేస్తూ సంఘ బాధ్యులను అభినందించారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి వెంకటశెట్టి, తమ ఆర్థిక నివేదికను సమర్పించి ఆమోదం పొందారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట అధ్యక్షులు నరేందర్ రెడ్డి, బిజినపల్లి అధ్యక్షులు మల్లయ్య గౌడ్, కల్వకుర్తి శాఖ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, కొల్లాపూర్ శాఖ నుంచి వెంకటేశ్వర్లు పాలెం నుంచి శారదమ్మ, నాగర్‌కర్నూల్ శాఖ నుంచి బుసిరెడ్డి సుధాకర్ రెడ్డితో పాటు 100మంది విశ్రాంత ఉద్యోగులు కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం

- ఆగి ఉన్న లారీని ఢీకొట్టి ఇద్దరు అక్కడికక్కడే మృతి

నవతెలంగాణ - కల్వకుర్తి



కల్వకుర్తి మండలం తాండ్ర గేటు సమీపంలో శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం చెందారు. తుమ్మలపల్లి గ్రామానికి చెందిన బోయ వెంకటేష్(30), కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన రామకృష్ణ (24) అనే వ్యక్తులు మోటార్ సైకిల్‌పై కల్వకుర్తి వైపు వస్తుండగా ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో వారిద్దరు అక్కడికక్కడే మృతి చెందినట్లు కల్వకుర్తి ఎస్సై మాధవరెడ్డి తెలిపారు. రోడ్డుపై లారీ ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా నిలిపివేయడంతో ఈ ప్రమాదం జరిగినట్లు మృతుడి కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

- మృతుల కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు చనిపోయిన విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకొని మృతుల కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా సంఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం భక్తుల కుటుంబ సభ్యులకు రూ.10వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. రోడ్డు ప్రమాదంలో ఇద్దరి యువకుల మృతి చెందడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ ఉన్నారు.



ఉపాధి కూలీల దగ్గర కాంగ్రెస్ పార్టీ ప్రచారం

నవ తెలంగాణ - ఊట్కూర్

మండల కేంద్రమైన ఉట్కూరులో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్ల వంశీధర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఊట్కూర్‌లోని పెద్ద చెరువులో ఉపాధి కూలీల దగ్గరకు వెళ్లి కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి వివరించి కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం వస్తే చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాల గురించి కూలీలకు వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు విగ్నేశ్వర్ రెడ్డి, ఎల్కోటి, లక్ష్మీకాంత్ రెడ్డి, లింగం, జగదీష్ గౌడ్, మల్లేపల్లి అశోక్, చందాపురం రవికుమార్, అర్బత్ జలాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రైతు సంబరాల విజేతలకు బహుమతులు



గట్టు : మండలం బల్గేర గ్రామంలో శ్రీ దిగంబర స్వామి ఉత్సవాల సదర్భంగా రైతు సంబరాలు నిర్వహించారు. బండ లాగుడు పోటీలకు 8 జతలు పాల్గొన్నాయి. గెలుపొందిన ఎద్దుల జత యజమానులకు బాసు శ్యామల హనుమంతు నాయుడు బహుమతి అందజేశారు. అనంతరం ఎద్దుల యజమానులను సన్మానించి, కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కమిటీ సభ్యులకు ప్రజలకు ధన్యవాదలు తెలిపారు. గెలుపొందిన వారు మొదటి బహుమతి నాగయ్య నంద్యాల జిల్లా రూ.50వేలు, రెండవ బహుమతి డాక్టర్ అఖిలాష్ రెడ్డి నాగర్‌కర్నూల్ రూ.40వేలు, మూడవ బహుమతి సుధాకర్ కంచిపాడు రూ.30వేలు, నాలుగవ బహుమతి దొడ్డి కోటి తిరుమలేష్ వర్క్యారు గ్రామం రూ.20వేలు, ఐదవ బహుమతి ఉప్పరి సుందరప్ప పందికోన గ్రామం రూ.10వేలు బహుమతి దాతలు జడ్పీటీసీ బాసు శ్యామల హనుమంతు నాయుడు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రూపావతి కిష్టప్ప, గిడ్డయ్య, మాజీ ఉపసర్పంచ్ మొగిలి హనుమంతు, గద్వాల్ తిమ్మప్ప, ఎస్.రాము, ఎల్లం దొడ్డి గోవిందు, లక్ష్మన్న, బసప్ప, ఎల్లందొడ్డి రాజు, జ్ఞానేశ్వర్, బాసు నాయుడు, లోకేష్, బాసు గోపాల్, డీఆర్.నాయుడు రాజు, రాజగోపాల్, బాసు నరసింహులు, కొనంగి బసప్ప, కిష్టప్ప, గ్రామ యువకులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



మక్తల్ : బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డిని మరొకసారి గెలిపించాలని ఓటర్లను కోరుతూ శనివారం మండలంలోని వివిధ గ్రామాలతో పాటు మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 3, 6, 12 వార్డులో పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారాన్ని ఉధృతం చేశారు. ఈ సందర్భంగా ఓటర్లను కలుస్తూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీల విస్మరించిందని ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలంటే పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపరిచిన మన్నె శ్రీనివాస్ రెడ్డికి ఓటు వేసి వేయించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మక్తల్ బీఆర్ఎస్ నాయకులు బండారి ఆనంద్, చుట్ల శంకర్, ఎలిగండ్ల బాలప్ప, వెంకటయ్య, అన్వర్, హుస్సేన్, మనన్, సాదిక్, బాచెడు రాజు, చిట్యాల మాజీ ఎంపీటీసీ మారుతి గౌడ్, భూత్పూరు బీఆర్ఎస్ నాయకులు రాఘవేందర్ రెడ్డి, భీమేషన్, కురువ చిన్న నరసింహులు, బీరప్ప, చందాపూర్ అశోక్, కుమార్ గౌడ్, రాములు, బద్రి, వెంకటప్ప, తిరుపతి, కొండయ్య, బలరాం, తదితరులు పాల్గొన్నారు.

మరికల్ పట్టణంలో భారీ దొంగతనం



నవతెలంగాణ-మరికల్

పట్టణంలో శనివారం అర్ధరాత్రి బస్టాండ్ వెనుక వీధిలో గౌడప్ప వాళ్ళ రాములు తండ్రి బుడ్డ బాలప్ప, ఇంట్లో దొంగతనం జరిగింది. రాములు అనే వ్యక్తి కుటుంబ సభ్యులకు, సంబంధించిన 30 తులాల బంగారం, 10లక్షల నగదు బీరువాలో అర్ధరాత్రి దొంగలించారు. పై అధికారు ల ఆదేశాల మేరకు ఎస్సై మురళి విచారణ చేయగా, రాత్రిపూట, ఉడకపోత కారణంగా ఇంటికి తాళం వేసి కాంపౌండ్‌లో నిద్రపోయారు. నిద్రలో ఉండ గా అర్ధరాత్రి, దొంగలు వచ్చి తాళం తీసి, బీరువాలో ఉన్న నగదు, బంగారం, ఎత్తుకెళ్లారు. ఉదయం ఇంటి యజమాని తలుపులు తెరవగా, బీరువా తెరిచి ఉన్నాయని బీరువా వద్దకు వెళ్లి చూడగా బీరువా తెరిచి ఉండడం చూసి ఆందోళన చెంది ఆభరణాలు, నగదు, కనిపించలేదు. ఎక్కడ వెతికిన ప్రయోజన లేకపోవడంతో స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటన స్థలానికి జగిలాలు జరిగిన సంఘటన నుంచి కళ్ళు దుకాణం వరకు వెళ్లి నిలిచిపోయాయి. తాళం చెవి ఎక్కడ ఉన్నదో చూసి తాళం తీసి దొంగతనం చేశారంటే అది తెలిసిన వ్యక్తుల పని అయి ఉంటుందని అనుమానాలు వ్యక్తం అవుతుందన్నారు. ఉన్నత అధికార ఆదేశాల మేరకు కేసు నమోదు చేసి త్వరలో దొంగలు పట్టుకుంటామని ఎస్సై మురళి తెలిపారు.

బీజేపీని పార్లమెంట్ ఎన్నికలలో ఓడించండి

నవతెలంగాణ-నారాయణపేట రూరల్

మహబూబ్‌నగర్ పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశానికి పేట జిల్లా కేంద్రం నుండి శనివారం సీపీఐ(ఎం) శ్రేణులు తరలి వెళ్లారు. బీజేపీ, దాన్ని మిత్రపక్షాలను ఓడించండనీ సీపీఐ(ఎం) నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి.వెంకట్రామి రెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, బాల్‌రామ్ మాట్లాడు తూ మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ దాని మిత్రపక్షాలను ఓడించాలన్నారు. పదేండ్ల మోడీ పాలన ప్రజా సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అంజిలయ్య గౌడ్, పుంజనూర్ ఆంజనేయులు, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జోషి, దస్తప్ప కాశప్ప, బాలప్ప, బొమ్మన్‌పాడ్ బాల్‌రామ్., నరహరి, మహ్మద్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత.. కేసు నమోదు

- 20 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం

నవతెలంగాణ-నర్వ

అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యంను పట్టుకొని స్వాధీన పరుచుకున్నట్లు నర్వ ఎస్ఐ సిహెచ్.కురుమయ్య తెలిపారు. నర్వ మండల పరిధిలోని ఉందే కోడు గ్రామంలో శుక్రవారం రాత్రి తెలంగాణ ప్రభుత్వము రేషన్ షాపుల ద్వారా అందజేసిన రేషన్ బియ్యాన్ని సేకరించి అక్రమంగా నిల్వ ఉంచారన్న పక్క సమాచారంతో ఎరుకలి మన్నెమ్మ భర్త లేట్ భీమప్ప ఇంట్లో ఏఎస్ఐ రాజేశ్వరరావు, కానిస్టేబుల్ వేణు,రఘు,లు కలసి తనిఖీ చేయగా అక్రమంగా నిల్వ చేసిన 63 బస్తాలు 20 క్వింటాళ్ళ రేషన్ బియ్యాన్ని పట్టుకొని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సి కుర్మయ్య తెలిపారు.

కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిని మల్లు రవి ని గెలిపించండి



నవతెలంగాణ - ధరూర్

నాగర్‌కర్నూల్ పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా కేటీ దొడ్డి మండలంలో ముసల్ దొడ్డి, పాగుంట, వెంకటాపురం, ఇర్కిచేడు తండ, ఇర్కిచేడు గ్రామాలలో ప్రచరకార్యక్రమంలో పాల్గొన్నారు, రాష్ట్రంలో ఇస్తున్న ఐదు గ్యారెంటీలు, కేంద్రంతో ఇవ్వబోతున్న ఆరు గ్యారంటీలు అమలు కావాలంటే రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసే దిశగా అడుగులు వెయలన్నారు.రాముడి పేరు చెప్పి ఓట్లు అడుగుతున్న బీజేపీ ప్రభుత్వం, రాముడు అందరివాడు కానీ బీజేపీ ప్రభుత్వం రాముడు ని ఒక పార్టీకి అంకితం చేశారు. ఆగస్టు 15 లోపల రైతుల రుణమాఫీ చేయబోతున్న కాంగ్రెస్ పార్టీకాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండు రోజుల్లోనే రెండు గ్యారంటీలు ఉచిత బస్, 10 లక్షల రూపాయల ఆరోగ్యశ్రీ బీమా అమలు చేసిందన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు. గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవినీ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రామస్తులను సరితమ్మ కోరారు.

బీజేపీ దాని మిత్ర పక్షాలను ఓడించి కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవి నిగెలిపించండి

- సీపీఐ(ఎం) జిల్లా నాయకులు వివి.నరసింహా

నవతెలంగాణ - గట్టు

గ్రామంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించి కూటమి తరపున కాంగ్రెస్ అభ్యర్థి అయినటువంటి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవిని గెలిపించాలని పార్టీ బుక్‌లెట్ విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా నాయకులు మాట్లాడుతూ రెండవ సారి అధికారంలోకి వచ్చిన బీజేపీ దేశవ్యాప్తంగా సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని మహిళల పైన జరుగుతున్న దాడులు అరికడతామని ధరలు తగ్గిస్తామని అవినీతి నిర్మూలిస్తామని, ప్రతి ఒక్కరు అకౌంట్‌లో రూ.15లక్షల వేస్తామని చెప్పిన బీజేపీ ప్రభుత్వం పూర్తిగా పదేళ్ల పరిపాలన కార్మిక ప్రజల పైన విపరీతమైన భారాలు మోపుతూ సంపన్నులకు దేశ సంపదను దోచిపెడుతుందని, ఇప్పటికి నిరుద్యోగ సమస్య తారస్థాయికి చేరిందని ధరలు పెరిగిపోయి సామాన్య ప్రజలు మధ్యతరగతి కొనలేని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని రెండవ పక్క మహిళలపై దాడులు హత్యలు అత్యాచారాలు పెరిగిపోయాయని పౌష్టికాహార లోపంతో రక్తహీనతతో ఉన్నారని 127 దేశాల ఆకలి సూచీలో మన దేశం 111 వ స్థానంలో ఉందని ఇప్పటికి దేశంలో నూటికి 30 శాతం మంది దారిద్ర రేఖకు దిగువన ఉన్నారని మరో ప్రక్క ప్రజల ఆదాయ కొనుగోలు శక్తి క్షీణించిపోతున్నాయని వ్యవసారంగం మొత్తం సంక్షోభంలోకి నిట్టబడిందని, అదే నుంచి వ్యవసారంగాన్ని కాపాడాల్సింది పోయి రైతు చట్టాలు తెచ్చి రైతుల భూములు కార్పొరేట్ శక్తులు కట్టబెట్టేందుకు విద్యుత్ సవరణ బిల్లు తీసుకొచ్చి దేశ ప్రజల సంపదను ఆదాని అంబానీలకు దోచి పెట్టేందుకు బిజెపి ప్రయత్నం చేస్తుందని, విద్య వైద్యము ప్రైవేట్ శక్తుల చేతికి వెళ్లిందని ప్రభుత్వ రంగ సంస్థలు పెట్రోలు డీజిల్ గ్యాస్ రోడ్లు రైల్వేలు ఇన్సూరెన్స్ బ్యాంకులు బొగ్గు విమానాయిరంగం నేషనల్ హైవేలు తదితర సంస్థలన్నీ ప్రైవేటు వ్యక్తుల చేతులకు వెళ్లినాయని అడవులను ఖనిజ సంపదను కొల్లగొడుతున్నారని రాబోయే భవిష్యత్తులో వీటిని రక్షించుకోవాలంటే కేంద్ర బీజేపీని ఓడించి కూటమి అభ్యర్థి అయినటువంటి మల్లు రవిని గెలిపించాలన్నారు.



ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నర్మద, నాయకులు కర్రెప్ప, స్వామి, గోవిందు, వెంకటేష్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు మారన్న భీముడు, నరసింహ, తిమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీని ఓడించండి

- ఇండియా కూటమిలో భాగమైన కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి
- సీఐటియూ జిల్లా అధ్యక్షులు ఏ.వెంకటస్వామి పిలుపు
- ఎన్నికల ప్రచార బుక్ లెట్ విడుదల

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

దేశంలో మతోన్మాద బిజెపిని ఓడించాలని ఇండియా కూటమిలో భాగమైన కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ.వెంకటస్వామి పిలుపునిచ్చారు. శాంతినగర్‌లో భీమన్న అధ్యక్షతన సీఐటీయూ మండల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏ.వెంకటస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గత పది ఏళ్లలో కేంద్రంలో బీజేపీ ప్రజా వ్యతిరేక పరిపాలన చేస్తూ కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికులకు తీరని నష్టం చేసిందని 24 కార్మిక చట్టాలను మార్చి 4 కోడ్‌లుగా కుదించిందన్నారు. దీనివల్ల కార్మికులకు హక్కులు లేకుండా చేసే కుట్ర చేసిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించకపోగా ఉన్న ఉద్యోగులను తొలగించారన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెట్రోలు, డీజిల్, వంటగ్యాస్ ధరలు విపరీతంగా పెంచి పేద ప్రజలపై భారాలు వేశారని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని కారు చౌకగా ప్రైవేటు పెట్టుబడిదారులకు అప్పగించారని దేశ సంపదను మొత్తం కొల్లగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. ఎలక్ట్రోరల్ బాండ్ల పేరుతో బీజేపీ భారీ అవినీతికి పాల్పడిందన్నారు. అలాంటి పార్టీకి సరైన గుణపాఠం చెప్పాలని అన్నారు.కార్మిక హక్కులను రక్షించుకోవడానికి రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడానికి బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, బీజేపీకి లోపాయికారి మద్దతు ఇస్తున్నదని బీజేపీకి మద్దతు ఇస్తున్న బీఆర్ఎస్‌ను కూడా ఓడించాలని ఇండియా కూటమిలో భాగమైన కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని గెలిపించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. అనంతరం మతోన్మాద బీజేపీని ఓడించాలని బుక్ లెట్‌ను విడుదల చేశారు వివిధ రంగాల కార్మికులకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ మండల కార్యదర్శి సంజీవరాజు, హమాలి యూనియన్ అధ్యక్షులు భీమన్న, కార్యదర్శి వేణు, కెవిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి పరంజ్యోతి, హమాలీలు నాగేష్, నరసింహ, గిడ్డన్న, అయ్యన్న, రామాంజనేయులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌తోనే దేశంలో మార్పు



- కాంగ్రెస్ నాయకులు సూర్య ప్రకాశ్ రెడ్డి, బాలకృష్ణ రెడ్డి

నవ తెలంగాణ - ఊట్కూర్

కాంగ్రెస్‌తోనే దేశంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు సాధ్యమని కాంగ్రెస్‌తోనే సామాన్యుడికి న్యాయం అని కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల పార్లమెంట్ ఇంచార్జి గవినోళ్ల బాలకృష్ణారెడ్డి, ఊట్కూర్ గ్రామ మాజీ సర్పంచ్ సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని పెద్దపొర్ల, చిన్నపొర్ల, ఎడవల్లి, నాగిరెడ్డిపల్లి గ్రామాలలో మహబూబ్‌నగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్ల వంశీధర్ రెడ్డిను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాన్యుడికి న్యాయం జరగాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్ల వంశీధర్ రెడ్డికి ఓటర్లు అభ్యర్థిగా మెజార్టీతో ఎంపీగా గెలిపించాలని ప్రజలకు కోరారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామాల్లో జరుగుతున్న పని ప్రదేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారం చేపట్టారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంను కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలోనే ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో రాగానే ఉపాధి కూలీలకు దాదాపు 400 రూపాయలు వచ్చేటట్లు కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీని కేంద్రంలో గెలిపించుకొని రాహుల్ గాంధీని ప్రధానిగా చేసుకుందామన్నారు. మరెన్నో పథకాలను పేదలకు కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందన్నారు. వంశీధర్ రెడ్డి ఎంపీగా గెలుపుతో పాలమూరు అభివృద్ధిలో దూసుకుని వెళ్తుందని, అలాగే మండలం అభివృద్ధి పనుల్లో ఆదర్శంగా ఉంటుందని ఆశభావం వ్యక్తం చేశారు. మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరికి త్వరలో మంత్రి పదవి చేపట్టే అవకాశం ఉందని, దీనితో మరింత అభివృద్ధి జరుగుతుందని, ప్రతి కార్యకర్త నిరంతరంగా శక్తి వంచన లేకుండా ఎంపీ అభ్యర్థి చల్ల వంశీధర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ గౌడ్, భీమయ్య, రవీందర్ రెడ్డి, ప్రశాంత్, ఉప్పరి రాజు, పోతుల లింగప్ప తో పాటు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

ఉదయమే పని ప్రదేశంలో టెక్నికల్ అసిస్టెంట్‌లు

నవ తెలంగాణ - ఊట్కూర్

మండల కేంద్రమైన ఊట్కూర్‌లో శుక్రవారం జరిగిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల పై సమీక్ష సమావేశంలో జడ్పీ సీఓ జ్యోతి, డిఆర్‌డిఓ రాజేశ్వరి హాజరై ఉపాధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో జరిగే ఉపాధి పనిలో పాల్గొనే కూలీల సంఖ్య పని విధానం గురించి ఆరా తీయడం జరిగింది. ఇందులో భాగంగానే టెక్నికల్ అసిస్టెంట్ ఫీల్డ్ అసిస్టెంట్ పంచాయత్ కార్యదర్శిల పని విధానం సరిగా లేదని పని విధానం మార్చుకోవాలని, ఉదయం 7గంటలకి పని ప్రదేశంలో పాల్గొని కూలీలకు కొలతలు చేయించాలని ఆదేశించారు. వీటి ఫలితం శనివారం మండలంలో కనిపించింది. ఉదాహరణకు మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ఉపాధి పనిలో భాగంగా పని ప్రదేశంలో జరిగే ఫీల్డ్ వర్క్ పనులకు దాదాపు 7గంటలకు ఉదయమే టెక్నికల్ అసిస్టెంట్ పాల్గొని కొలతలు ఇవ్వడం జరిగిందని. అలాగే మండల పరిధిలోని పగిడిమారి గ్రామంలో పంచాయతి కార్యదర్శి టెక్నికల్, అసిస్టెంట్ ఉదయమే వెళ్లి పని ప్రదేశంలో కొలతలు ఇచ్చి కూలీలకు పనులు చేసే విధానంపై అవగాహన కల్పించడం జరిగిందని సమాచారం. నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఉండ్రు మట్టి తీసే పనులు ఉదయమే ప్రారంభమయ్యాయి. ఉదయమే టెక్నికల్ అసిస్టెంట్ పంచాయత్ కార్యదర్శి పని ప్రదేశంలో రావటం కూలీలకు పని చేసే విధానం కొలతలు ఇచ్చి కూలీలలో ఉత్సవం నింపటం అధిక సంఖ్యలో కూలీలు పనికి రావాలని కోరడం పట్ల కూలీలు హర్ష వ్యక్తం చేస్తున్నారు.



పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం

- రూ.1,00,116 శాశ్వత అన్నదానంకు విరాళం

నవతెలంగాణ - ధరూర్

కెటి.దొడ్డి మండలం జోగులాంబ గద్వాల జిల్లాకు పాగుంట వెంకన్న దేవస్థానంకు రాయచూరు జిల్లా ఆత్కుర్ గ్రామానికి చెందిన రజనీకాంత్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి శాశ్వత అన్నదానంకు 1,00,116 రూపాయలు విరాళం దేవాలయం పెద్దలకు అందజేయడం జరిగింది. వారికి ఎల్లవేళలా పాగుంట లక్ష్మీ వెంకటే శ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నామని ఆయన తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ అర్చకులు కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.



ఉపాధి కూలీ 600 రూపాయలు పెంచాలి



- అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

మక్తల్ : మక్తల్ మండలంలోని దాసర్‌దొడ్డి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీల దగ్గరికి వెళ్లి పనులు కూలీలతో నేరుగా మాట్లాడడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు సరైన వేతనం చెల్లించకుండా వెట్టి చేయించుకుంటున్నారని ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు ఎస్.కిరణ్, ఎపికెఎస్ జిల్లా అధ్యక్షుడు భగవంతు, పిడియస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్ అన్నారు. వారు మాట్లాడుతూ 45 డిగ్రీల వేసవి ఎండలో పనులకు వెళుతున్నారు. గట్టి నేలలు కావడంతో గడ్డపారాలు తవ్వే వారికి చేతులకు గుల్లలు వస్తున్నాయి. ఎండ తీవ్రతకు పనిచేయడం వల్ల వెంటనే నిరసించి పోతున్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు మెడికల్ కిట్లు లేవు. తాగునీటి కోసం పలుమార్లు గ్రామాల్లోకి వెళ్లి తీసుకు రావాల్సి వస్తున్నది. వేసవిలో పనిచేసిన కూలీలకు రోజు కూలితో 50శాతం అలవెన్స్ పెంచి ఇవ్వాలి. ఏడాది పొడున 200 రోజులు పనులు ఇవ్వాలి. తాగునీటి సరఫరా లేదు. కూలీలకు పనిముట్లు గడ్డపారలు గంపలు ఇవ్వటం లేదు గ్రామంలో అధిక సంఖ్యలో 200 వరకు అధిక సంఖ్యలో మహిళా కూలీలు పనులు చేస్తున్నారు. తక్షణమే ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సాంకేతిక లోపాలతో ఈ కేవైసీ చేయకపోవడం వల్ల వేతనాలు వందల మందికి అందలేదని చెప్పారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలి. కనీస సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గోపాల్, ఆంజనేయులు, బాలరాజు, కె.కతలప్ప, సత్యమ్మ వెంకటప్ప, వెంకటమ్మ ఉప్పరి, లచ్చమ్మ యం.నరసింహులు, సి.గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

క్రిష్ణాలో ఫస్ట్ ఎయిడ్ క్లినిక్ సీజ్



నవ తెలంగాణ - క్రిష్ణా

కృష్ణలోని ఆర్ఎంపీ డాక్టర్ మైనుద్దీన్ ఫస్ట్ ఎయిడ్ క్లినిక్‌ను జిల్లా వైద్య శాఖ అధికారులు శనివారం సీజ్ చేశారు. ఎలాంటి అనుమతులు సరైన అర్హత కూడా లేకుండా క్లినిక్ నడుపుతూ తన పరిధికి మించిన వైద్యం చేసి పేద ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాడని వైద్య శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. మూడు రోజుల క్రితం ఆర్ఎంపీ డాక్టర్ మైనుద్దీన్ నిర్లక్ష్యం వల్ల తంగిడి గ్రామానికి చెందిన కల్లప్పగౌడ అనే వ్యక్తికి మూత్ర నాళంలో పైపువేసి చికిత్స చేశాడు. అది వికటించి మూత్ర నాళంలోని అధిక రక్తస్రావం రావడంతో ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. ఆయన ప్రాణప్రయస్థితికి చేరుకోవడంతో ఈ నేపథ్యంలో ఆ వ్యక్తి కుటుంబ సభ్యులు ఆర్ఎంపీ డాక్టర్ పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు, వైద్యాధికారులకు ఫిర్యాదు చేశారు. శనివారం జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు ఆర్ఎంపీ డాక్టర్ క్లినిక్‌ను తనిఖీ చేసిన జిల్లా వైద్య శాఖ బృందం క్లినిక్‌ను మూసివేశారు, ఎలాంటి అనుమ తులు లేకుండా సరైన అర్హత లేకుండా క్లినిక్ నడుపుతూ అధునాతమైన వైద్య పరికరాలు, బెడ్లు, డేట్ అయిపోయిన మందులు, ఇంజక్షన్లు, సిలైన్లు, యాంటీబయాటిక్ మందులు చూసి వైద్యాధికారులు నివ్వరబోయ్యారు, ఆర్ఎంపి డాక్టర్ మైనుద్దీన్ విద్యారతపై ఆరా తీశారు. ఎలాంటి అర్హత లేకుండా వైద్యం చేయడం పై అధికారులు షాక్ కు గురయ్యారు. వెంటనే క్లినిక్‌ను సీజ్ చేశారు. ఈ తనిఖీలో జిల్లా ప్రోగ్రామింగ్ ఆఫీసర్లు డాక్టర్ రాఘవేంద్ర రెడ్డి, డాక్టర్ సాయిరాం, సూపర్డెంట్ వెంకటేష్ గౌడ్, ఏఎన్ఎం అలివేలమ్మ, వరలక్ష్మి, రెవెన్యూ అధికారులు, పోలీస్ అధికారులు రామస్వామి, ఉన్నారు.

చింతలకుంట మాజీ సర్పంచ్ కాంగ్రెస్‌లో చేరిక

- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరిత తిరుపతయ్య

నవతెలంగాణ - ధరూర్

గద్వాల నియోజకవర్గం కేటి.దొడ్డి మండలం చింతలకుంట గ్రామ బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ మునిస్వామి, వెంకటేష్, వీరేష్, హన్మేష్ తదితరులు చింతలకుంట జనార్ధన్ అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. 100 రోజుల ప్రజా ప్రభుత్వం మహాలక్ష్మి, చేయూత, గృహజ్యోతి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇల్లు ఇంటి నిర్మాణంకై 5లక్షల సాయం, మహాలక్ష్మి 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 28000పై చిలుకు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, అలాగే 563 పోస్టులతో గ్రూప్1, మోగా డీఎస్సీ, సింగరేణి ఉద్యోగాలకి నోటిఫికేషన్ జారీ చేసిన కాంగ్రెస్ పార్టీకు అండగా నిలిచి, రానున్న పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవి గారిని గెలిపించి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కానుకగా ఇవ్వడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అమరావాయి కృష్ణారెడ్డి, చింతలకుంట గోవర్ధన్, ఆనంద్ గౌడ్, నర్సింహులు, జంబయ్య, మౌలయ్య ఉన్నారు.